# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 13 డిసెంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 316/ పేజీలు : 8 / వెల : రూ.5/-




ముఖ్యమంత్రి సారూ..! నేను గుర్తున్నానా..



## రైతుకు బేడీలు వేయాల్సిన అవసరం
# ఏమొచ్చింది?

- సీఎం రేవంత్ సీరియస్
- అధికారులతో మాట్లాడిన సీఎం.. ఘటనపై ఆరా తీశారు
- విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులను సీఎం ఆదేశం
- నిమ్స్ ఎమర్జెన్సీ విభాగంలో రైతుకు చికిత్స అందిస్తున్నారు
- హీర్యా నాయక్‌కు మెరుగైన వైద్యం అందించాలి : సీఎం రేవంత్

2



## జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్
# ఆమోదం..!!

- పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి
- ఎన్నికల ముసాయిదా బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం
- కీలక బిల్లులు సభ ముందుకు వచ్చే అవకాశం
- 13, 14 తేదీల్లో తప్పనిసరిగా సభకు హాజరు కావాలి
- తమ ఎంపీలకు భాజపా, కాంగ్రెస్‌లు విప్ జారీ చేశాయి
- తాజా పార్లమెంటు సమావేశాల్లోనే ఈ బిల్లులను
- పార్లమెంటులో ప్రవేశపెట్టాలని భావిస్తోన్న ప్రభుత్వం..
- తాజాగా కేంద్ర కేబినెట్‌లో ఆమోదముద్ర వేసింది

జమిలి ఎన్నికలకు సంబంధించి మరో ముందడుగు పడింది. వీటికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల

## ‘ఉపాధి’ నిధులున్నా బిల్లులు...
# ఎందుకు చెల్లించట్లేదు?

## : సీఎం చంద్రబాబు ఆగ్రహం

- రానున్న 3 నెలల్లో ప్రతి పింఛన్‌ను జిల్లా కలెక్టర్లు పరిశీలించాలి
- ఉపాధి హామీ పథకాన్ని డిమాండ్‌కు అనుగుణంగా నిర్వహించాలి
- వంద రోజుల పనిదినాలు సరిగా నిర్వహిస్తే మెటీరియల్ కాంపోనెంట్ వస్తుంది
- కానీ పని దినాలు, మెటీరియల్ కాంపోనెంట్‌ను పూర్తి చేయలేకపోతురు
- పల్లె పండగలో 14.8 శాతమే పనులు చేశారు..
- ఇంకా నెలన్నర సమయమే ఉందని గుర్తుచేశారు
- పని పూర్తయ్యాక బిల్లులు ఎందుకు చెల్లించట్లేదని అడిగారు
- కలెక్టర్లు ఎందుకు నిర్లిప్తంగా ఉంటున్నారని ఆగ్రహం వ్యక్తం
- వారి వద్ద ఉపాధి హామీ డబ్బులున్నా బిల్లులు ఎందుకు చెల్లించట్లేదు
- జల్‌జీవన్ మిషన్‌ను గత ప్రభుత్వం దెబ్బతీసింది
- గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రహదారుల నిర్మాణం తిరిగి ప్రారంభించాం
- తల్లిదండ్రులు చనిపోయిన చిన్నారులుంటే వారికీ పింఛన్ ఇవ్వాలి
- సదరం ధ్రువీకరణ పత్రాలను అర్హులకే దక్కేలా చూడాలి
- రాజధాని అమరావతి వేగంగా అభివృద్ధి చెందే నగరం
- విజయవాడ, గుంటూరు వంటివి అమరావతిలో కలిసిపోతాయి
- పట్టణీకరణ పెరుగుతున్న దృష్ట్యా నిరంతరాయంగా ప్రణాళికలుండాలి
- ఔటర్ రింగ్‌రోడ్డు వెలుపల మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి
- స్వచ్ఛాంధ్రలో భాగంగా పచ్చదనాన్ని పెంచేలా చూడాలి
- స్వచ్ఛత-శుభ్రత అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి
- గత ప్రభుత్వం 82 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త వదిలి వెళ్లింది
- ఎంత మంది యువతకు ఉపాధి కల్పించారన్నది ముఖ్యం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

2 లో



**అమరావతి:** రానున్న 3 నెలల్లో ప్రతి పింఛన్‌ను జిల్లా కలెక్టర్లు పరిశీలించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. చాలామంది అనర్హులకు పింఛన్లు వెళ్తున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ చేసిన వ్యాఖ్యలకు ఆయన ఈ విధంగా స్పందించారు. సచివాలయంలో రెండో రోజు కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడారు. ఉపాధి హామీ పథకాన్ని డిమాండ్‌కు అనుగుణంగా నిర్వహించాలన్నారు. వంద రోజుల పనిదినాలు సరిగా నిర్వహిస్తే మెటీరియల్ కాంపోనెంట్ వస్తుందని చెప్పారు. కానీ పని దినాలు, మెటీరియల్ కాంపోనెంట్‌ను పూర్తి

## మనసంతా విశాఖపైనే.. చంద్రబాబు సర్కార్
# ఫుల్ ఫోకస్..

**మూడు దశల్లో రూ.84,700 కోట్లు..**

స్టీల్ సిటీని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేందుకు శరవేగంగా అడుగు లు వేస్తోంది. ఓ వైపు అమరావతి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఏపీ ప్రభుత్వం.. ఇంకోవైపు మనసంతా విశాఖే అని చాటుకుంటోంది. ప్రకృ తి సోయగాలకు నిలయమైన సుం దర నగరాన్ని.. అన్ని రంగాల్లో దూ సుకెళ్లేలా వ్యూహాలు రచిస్తోంది.

..2వ పేజీలో



## జగన్.. రైతులను దగా చేసిన మీకు
# నిరసన చేపట్టే అర్హత ఉందా?

**రైతుకు ఎవరు అండగా నిలబడ్డారో జగన్ ఒకసారి చూడాలి**

**ధాన్యం కొనుగోళ్లపై జగన్ చేసిన వ్యాఖ్యలపై ‘ఎక్స్’ వేదికగా మంత్రి స్పందన**

మీ హయాంలో ఈ సమయానికి కేవలం 8.23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమే సేకరించారు

బాధ్యత కలిగిన మా కూటమి ప్రభుత్వం 15.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించింది

- 48 గంటలలోపే డబ్బులు జమ చేస్తున్నాం
- జగన్ పాలనలో ఏ రోజైనా రైతులకు సక్రమంగా చెల్లింపులు చేశారా?
- రైతులను దగా చేసిన మీకు నిరసన ర్యాలీలు చేసే అర్హత ఉందా?’: మంత్రి నాదెండ్ల

**అమరావతి:** రైతుకు ఎవరు అండగా నిలబడ్డారో జగన్ ఒకసారి చూడాలని మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. ధాన్యం కొనుగోళ్లపై జగన్ చేసిన వ్యాఖ్యలపై ‘ఎక్స్’ వేదికగా మంత్రి స్పందించారు. “మీ హయాంలో ఈ సమయానికి కేవలం 8.23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమే సేకరించారు. బాధ్యత కలిగిన మా కూటమి ప్రభుత్వం 15.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించింది. 48 గంటలలోపే డబ్బు లు జమ చేస్తున్నాం. జగన్ పాలనలో ఏ రోజైనా రైతులకు సక్రమంగా చెల్లింపు లు చేశారా? గోతాలు కూడా సరిపడా ఇవ్వలేకపోయారు. రైతులను దగా



చేసిన మీకు నిరసన ర్యాలీలు చేసే అర్హత ఉందా?” అని నాదెండ్ల మనోహర్ నిలదీశారు.

..2వ పేజీలో

# ఏపీలో భారీ వర్షాలు
## వచ్చే 3 రోజుల వాతావరణం

ఫెంగల్ తుఫాన్‌తో ఇబ్బం దులు పడిన దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల వైపు వచ్చిన అల్పపీడన ప్రభావం రాష్ట్రంపై పెద్దగా ఉండదని వాతావరణ శాఖ తెలిపింది.



## వైకాపాకు...
# మరో షాక్..!

**మాజీ మంత్రి అవంతి రాజీనామా**

- జగన్‌పై అవంతి పలు విమర్శలు చేశారు
- ప్రజలు ఇచ్చిన తీర్పును జగన్ గౌరవించాలి
- ఐదేళ్లు పాలించాలని కూటమికి ప్రజలు తీర్పు ఇచ్చారు
- పార్టీ అంటే ప్రజాస్వామ్యబద్ధంగా ఉండాలి
- ఐదేళ్లు కార్యకర్తలందరూ ఇబ్బంది పడ్డారు : అవంతి

**విశాఖపట్నం :** వైకాపాకు మరో షాక్ తగిలింది. మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. విశాఖపట్నంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ప్రకటించారు. రాజీనామా లేఖను వైకాపా అధ్యక్షుడు జగన్, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ విజయ సాయిరెడ్డికి పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జగన్‌పై అవంతి పలు విమర్శలు చేశారు. “ప్రజలు ఇచ్చిన తీర్పును జగన్ గౌరవించాలి. ఐదేళ్లు పాలించాలని కూటమికి ప్రజలు తీర్పు ఇచ్చారు. కనీసం ఐదు నెలల కూడా సమయం ఇవ్వకుండా ధర్నాలు అంటే ఎలా? వైకాపాలో కార్యకర్తలు నలిగిపోయారు. పార్టీ అంటే ప్రజాస్వామ్యబద్ధంగా ఉండాలి. ఐదేళ్లు కార్యకర్తలందరూ ఇబ్బంది పడ్డారు. తాడేపల్లిలో కూర్చుని ఆయన (జగన్‌ను ఉద్దేశించి) ఆదేశాలిస్తారు.. కానీ క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఇబ్బంది పడ్డారు” అని అవంతి శ్రీనివాస్ వ్యాఖ్యానించారు.

## వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి...
# ఆక్సిజన్ ఇచ్చి నిలబెట్టాం..!!

**‘రాష్ట్రమే ఫస్ట్.. ప్రజలే ఫైనల్’ అనే నినాదంతో ముందుకెళ్తున్నాం**

రాష్ట్ర ప్రజల బలమైన కోరికతో ఆవిర్భవించిన ప్రభుత్వ పాలనలో ఆరునెలలు గడిచింది

బాధ్యతలు చేపట్టిన తొలి క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను తీర్చేందుకు అందరు కృషి చేస్తున్నారు

‘రాష్ట్రమే ఫస్ట్.. ప్రజలే ఫైనల్’ అనే నినాదంతో ముందుకెళ్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు.

- ఈ ఆరు నెలల్లో గాడి తప్పిన వ్యవస్థల్ని సరిదిద్దాం
- సుపరిపాలనతో వేగవంతమైన నిర్ణయాలతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాం
- చేయాల్సింది ఎంతో ఉందనే బాధ్యతను గుర్తెరిగి.. ప్రణాళికతో ముందుకువెళ్తున్నాం
- ‘స్వర్ణాంధ్ర - 2047’ విజన్‌తో ఆంధ్రప్రదేశ్‌ను నంబర్ 1గా నిలబెడతాం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలైంది
- ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం : నారా లోకేశ్

2 లో

**అమరావతి:** ‘రాష్ట్రమే ఫస్ట్.. ప్రజలే ఫైనల్’ అనే నినాదంతో ముందుకెళ్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర ప్రజల బలమైన కోరికతో ఆవిర్భవించిన ప్రభుత్వ పాలనలో ఆరునెలలు గడిచిందన్నారు. నిర్బంధం, సంక్షోభం, అభద్రతలో గడిచిన ఐదేళ్ల కాలాన్ని ప్రజలు ఒక పీడకలగా భావించి తమ అభివృద్ధి, పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని చెప్పారు. ఈ మేరకు ‘ఎక్స్’లో ఆయన పోస్ట్ చేశారు. “బాధ్యతలు చేపట్టిన తొలి క్షణం నుంచి ప్రజల ఆశలు, ఆకాంక్షలను తీర్చేందుకు నాతో పాటు మంత్రివర్గ సహచరులంతా కృషి చేస్తున్నారు. ఈ ఆరు నెలల్లో గాడి తప్పిన వ్యవస్థల్ని సరిదిద్దాం. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి నిలబెట్టాం.



# 'ఉపాధి' నిధులున్నా బిల్లులు ఎందుకు చెల్లించట్లేదు?

**(మొదటిపేజి తరువాయి)** చేయలేకపోతున్నారని సీఎం అన్నారు. పల్లె పండగలో 14.8 శాతమే పనులు చేశారన్నారు. ఇంకా నెలన్నర సమయమే ఉందని గుర్తుచేశారు. అల్లూరి జిల్లాలో 54 శాతమైతే.. మరో జిల్లాలో 1.6 శాతమే పనులు కావడంపై సీఎం ప్రశ్నించారు. పని పూర్తయ్యాక బిల్లులు ఎందుకు చెల్లించట్లేదని అడిగారు. కలెక్టర్లు ఎందుకు నిర్లిప్తంగా ఉంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి వద్ద ఉపాధి హామీ డబ్బులున్నా బిల్లులు ఎందుకు చెల్లించట్లేదని ప్రశ్నించారు. "జల్‌జీవన్ మిషన్‌ను గత ప్రభుత్వం దెబ్బతీసింది. గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రహదారుల నిర్మాణం తిరిగి ప్రారంభించాం. కనీస మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. తల్లిదండ్రులు చనిపోయిన చిన్నారులుంటే వారికీ పింఛన్ ఇవ్వాలి. సదరం ధ్రువీకరణ పత్రాలను అర్హులకే దక్కేలా చూడాలి. రాజధాని అమరావతి వేగంగా అభివృద్ధి చెందే నగరం. విజయవాడ, గుంటూరు వంటివి అమరావతిలో కలిసిపోతాయి. పట్టణీకరణ పెరుగుతున్న దృష్ట్యా నిరంతరాయంగా ప్రణాళికలుండాలి. ఔటర్ రింగ్‌రోడ్డు వెలుపల మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి. స్వచ్ఛాంధ్రలో భాగంగా పచ్చదనాన్ని పెంచేలా చూడాలి. స్వచ్ఛత–శుభ్రత అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి.



గత ప్రభుత్వం 82 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త వదిలి వెళ్లింది. చెత్త తొలగించే పనులు వేగంగా పూర్తి చేయాలి" అని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పరిశ్రమలపై ఆ శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఎంత మంది యువతకు ఉపాధి కల్పించారన్నది ముఖ్యమన్నారు. 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయాల్సి ఉందని చెప్పారు. భూసేకరణ సమయంలో స్థానిక రైతులను కూడా భాగస్వాములను చేయాలని పేర్కొన్నారు. ఆర్సెలార్, బీపీసీఎల్ రిఫైనరీ ఇలా వేర్వేరు పరిశ్రమలకు భూమి అవసరమని చెప్పారు. పరిశ్రమలకు భూములిచ్చే అంశంలో రైతులను భాగస్వాములను చేయాలన్నారు. అమరావతి తరహాలోనే రైతులను భాగస్వాములను చేయాలని ఆదేశించారు. వివిధ రంగాల్లో ఎంఎస్ఎంఈలను పెద్దఎత్తున ఏర్పాటు చేసేలా ప్రోత్సహించాలన్నారు. ఎంఎస్ఎంఈలను ఎన్యుమరేషన్ చేయించే పని త్వరితగతిన పూర్తి కావాలని పేర్కొన్నారు. ఒక పరిశ్రమ తయారు చేసిన ఉత్పత్తి.. మరో పరిశ్రమకు ముడిసరకు అవుతోందని వివరించారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై కేబినెట్ సబ్ కమిటీ కూడా వేశారని మంత్రి లోకేశ్ అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలోనూ చర్యలు తీసుకోవాలన్నారు.

## వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి... ఆక్సిజన్ ఇచ్చి నిలబెట్టాం..!!

**(మొదటిపేజి తరువాయి)** సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సుపరిపాలనతో వేగవంతమైన నిర్ణయాలతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాం. చేయాల్సింది ఎంతో ఉందనే బాధ్యతను గుర్తెరిగి.. ప్రణాళికతో ముందుకువెళ్తున్నాం. మీ ఆశీస్సులు, భాగస్వామ్యంతో.. 'స్వర్ణాంధ్ర – 2047' విజన్‌తో ఆంధ్రప్రదేశ్‌ను నంబర్ 1గా నిలబెడతాం"అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలైందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. "ఐదేళ్లలో విధ్వంసమైన రాష్ట్రం, అస్తవ్యస్తమైన వ్యవస్థలు, అప్పులు వారసత్వంగా వచ్చాయి. సంక్షోభాలను అవకాశాలుగా, సంక్షేమంగా మలిచే చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచీ రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తోంది. పిచ్చిపిచ్చి రంగులు ఉండవు.. మా బొమ్మలు కనిపించవు.. పబ్లిసిటీ కంటే రియాలిటీకే మా ప్రాధాన్యం. రాష్ట్రమే ఫస్ట్...ప్రజలే ఫైనల్ అనే నినాదం కూటమి ప్రభుత్వ విధానంగా అమలు చేస్తున్నాం. ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం" అని లోకేశ్ పేర్కొన్నారు.

## రైతుకు బేడీలు వేయాల్సిన అవసరం ఏమొచ్చింది?

**సీఎం రేవంత్ సీరియస్**

**అధికారులతో మాట్లాడిన సీఎం.. ఘటనపై ఆరా తీశారు**

**విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులను సీఎం ఆదేశం**

**నిమ్స్ ఎమర్జెన్సీ విభాగంలో రైతుకు చికిత్స అందిస్తున్నారు**

**హీర్యా నాయక్‌కు మెరుగైన వైద్యం అందించాలి : సీఎం రేవంత్**



**హైదరాబాద్:** లగచర్ల దాడి కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న రైతు హీర్యానాయక్‌కు సంగారెడ్డి జైలులో వైద్య పరీక్షల సమయంలో ఛాతీనొప్పి వచ్చింది. జైలు నుంచి ఆస్పత్రికి తరలిస్తుండగా రైతు హీర్యానాయక్‌కు బేడీలు వేసి తీసుకెళ్లిన ఘటనపై సీఎం రేవంత్ తీవ్రంగా స్పందించారు. రైతుకు బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులతో మాట్లాడిన సీఎం.. ఘటనపై ఆరా తీశారు. విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు. ఛాతీనొప్పి రావడంతో రైతు హీర్యానాయక్‌కు మొదట సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందించారు. హీర్యానాయక్ ఆరోగ్యం నిలకడగా ఉందని.. మెరుగైన చికిత్స కోసం పంజాగుట్ట నిమ్స్‌కు తరలించారు. నిమ్స్ ఎమర్జెన్సీ విభాగంలో రైతుకు చికిత్స అందిస్తున్నారు. హీర్యా నాయక్‌కు మెరుగైన వైద్యం అందించాలని సీఎం ఆదేశించారు.

## జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం..!!

**(మొదటిపేజి తరువాయి)** సమావేశాల్లోనే జమిలి ఎన్నికల ముసాయిదా బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉందని సంబంధిత వర్గాల సమాచారం. దీంతో కీలక బిల్లులు సభ ముందుకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో 13, 14 తేదీల్లో తప్పనిసరిగా సభకు హాజరు కావాలని తమ ఎంపీలకు భాజపా, కాంగ్రెస్‌లు విప్ జారీ చేశాయి. జమిలి ఎన్నికలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతోన్న వేళ.. దీనిపై ఏకాభిప్రాయం సాధించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. విస్తృత సంప్రదింపుల కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లును సిఫార్సు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. దీని ద్వారా వివిధ రాష్ట్రాల శాసనసభ స్పీకర్లతోనూ సంప్రదింపులు జరిపేందుకు ప్రభుత్వం ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. దీంతోపాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అన్ని భాగస్వామ్య పక్షాలకు అవకాశం కల్పించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పార్లమెంటు నుంచి పంచాయతీ వరకు అన్ని ఎన్నికలనూ ఒకేసారి నిర్వహించడంపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో రూపొందించిన నివేదికను భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఈ ఏడాది మార్చిలో అందించారు. అనంతరం కోవింద్ కమిటీ ఇచ్చిన సిఫార్సులకు కేంద్ర మంత్రివర్గం ఈ సెప్టెంబరులోనే పచ్చజెండా ఊపింది. తాజా పార్లమెంటు సమావేశాల్లోనే ఈ బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టాలని భావిస్తోన్న ప్రభుత్వం.. తాజాగా కేంద్ర కేబినెట్‌లో ఆమోదముద్ర వేసింది. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల ప్రతిపాదనలను 30కిపైగా పార్టీలు సమర్థించగా.. కాంగ్రెస్ సహా 15 పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ ప్రతిపాదన ఆచరణాత్మకమైనది కాదని కాంగ్రెస్ పేర్కొంటోంది. తమ పార్టీ జమిలి ఎన్నికలకు మద్దతివ్వడం లేదని, ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలంటే ఎప్పుడు అవసరమైతే అప్పుడు ఎన్నికలు నిర్వహించాలని వాదిస్తోంది.

## మందుబాబులకు కిక్కిచ్చే న్యూస్..

**ఇక తాగి.. తూగడమే లేటు..!**

**మందుబాబులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇక ఆ నగరాల్లో ప్రీమియం లిక్కర్ స్టోర్స్‌కు ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ స్టోర్ల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయనుంది.**



ఆరునెలల కిందట ఏర్పాటైన కూటమి ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన లిక్కర్ పాలసీలో మందు బాబుల కోసం తీసుకొచ్చిన మరో ప్రాజెక్టు ఇది. రాష్ట్రంలోని 12 ప్రధాన నగరాల్లో ప్రీమియం మద్యం స్టోర్ల ఏర్పాటుకు ఎక్సైజ్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ స్టోర్ల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయనుంది. ఈ ప్రీమియం మద్యం స్టోర్ల ఏర్పాటు ద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెరుగడమే కాకుండా వినియోగదారులకు వివిధ రకాల బ్రాండ్లతో పాటు అధిక సేవలందించాలనే ఉద్దేశ్యంతో ఈ చర్య తీసుకుంది.

## మనసంతా విశాఖపైనే.. చంద్రబాబు సర్కార్ ఫుల్ పోకస్..

**మూడు దశల్లో రూ.84,700 కోట్లు..**

**స్టీల్ సిటీని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేందుకు శరవేగంగా అడుగులు వేస్తోంది. ఓ వైపు అమరావతి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఏపీ ప్రభుత్వం.. ఇంకోవైపు మనసంతా విశాఖే అని చాటుకుంటోంది. ప్రకృతి సోయగాలకు నిలయమైన సుందర నగరాన్ని.. అన్ని రంగాల్లో దూసుకెళ్లేలా వ్యూహాలు రచిస్తోంది.**

మొన్న టీసీఎస్.. నిన్న గూగుల్‌తో ఎంవోయూ.. ఇంకోవైపు పారిశ్రామిక హబ్‌గా మార్చేందుకు ప్రణాళికలు. హెచ్‌పీసీఎల్, ఎన్టీపీసీ హైడ్రో పవర్ లాంటి వాటిలో లక్షల




కోట్ల పెట్టుబడులు. వీటితో పాటు టూరిజం, ఫార్మా అన్ని రకాలుగా విశాఖకు పెద్దపీట వేస్తోంది చంద్రబాబు ప్రభుత్వం. స్టీల్ సిటీని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేందుకు శరవేగంగా అడుగులు వేస్తోంది. ఓ వైపు అమరావతి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఏపీ ప్రభుత్వం.. ఇంకోవైపు మనసంతా విశాఖే అని చాటుకుంటోంది. ప్రకృతి సోయగాలకు నిలయమైన సుందర నగరాన్ని.. అన్ని రంగాల్లో దూసుకెళ్లేలా వ్యూహాలు రచిస్తోంది.

**మూడు దశల్లో రాబోతున్న ప్రాజెక్ట్‌కి రూ.84,700కోట్లు..** NTPC, AP GENCOల ఫిఫ్టీ ఫిఫ్టీ భాగస్వామ్యంతో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ నిర్మాణం కాబోతుంది. మూడు దశల్లో రాబోతున్న ప్రాజెక్ట్‌కు 84,700 కోట్ల రూపాయల పెట్టుబడులు రాబోతున్నాయి. దీంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 25 వేల మందికి ఉపాధి దొరకనుంది. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నా మంటోన్న ప్రభుత్వం.. ఉత్పత్తి వ్యయం తగ్గించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తోంది. ఎండ్ టు ఎండ్ సొల్యూషన్ కాన్సెప్ట్‌లో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయబోతుంది. ఈ మధ్యే రిలయన్స్ గ్రూప్, ఏపీ ప్రభుత్వంతో MOU కుదుర్చుకుంది. రెండున్నర లక్షల మందికి ఉపాధి కల్పించేలా 65 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతుంది.

**జపాన్ కంపెనీ నిప్పన్ స్టీల్స్ జాయింట్ వెంచర్..** కొద్దిరోజుల క్రితం ఉమ్మడి విశాఖకు మిట్టల్ గ్రూప్ తీపికబురు అందించింది. దేశీయ ఉక్కు రంగంలో దిగ్గజ సంస్థ ఆర్సెలార్ మిట్టల్.. జపాన్‌కు చెందిన నిప్పన్ స్టీల్స్ జాయింట్ వెంచర్ కంపెనీ రెండు దశల్లో పెట్టుబడులు పెట్టాలని డిసైడ్ అయింది. మొదటి దశలో 70 వేల కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. రాష్ట్ర చరిత్రలోనే ఇది భారీ ఇన్వెస్ట్‌మెంట్. అనకాపల్లి సమీపంలోని నక్కపల్లి రాజయ్యపేట దగ్గర ఐఎస్‌పీ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వానికి ఆ సంస్థ ప్రతిపాదన పంపించింది.

**గూగుల్‌తో ప్రభుత్వం కీలక ఒప్పందం...** మరోవైపు టీసీఎస్ క్యాంపస్ ఏర్పాటుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. గతంలో డల్లాస్ టెక్నాలజీ సెంటర్‌గా ఉన్న ఎల్ఎల్‌పీ ప్రాంగణాన్ని క్యాంపస్‌కి కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. లేటెస్ట్‌గా గూగుల్‌తో కీలక ఒప్పందం చేసుకుంది. ఈ విషయాన్ని కలెక్టర్ల సమావేశంలో ప్రస్తావించారు సీఎం చంద్రబాబు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సీ కేబుల్ కనెక్టివిటీ వస్తే విశాఖ ఓ డీప్ టెక్ డెస్టినేషన్ అవుతుందన్నారు. మంత్రి లోకేష్ కృషితో గూగుల్ ఏర్పాటుకు లైన్ క్లియర్ అయ్యిందని.. గూగుల్ ఎంవోయూతో అభివృద్ధి జరుగుతుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీ ప్రభుత్వానికి విశాఖ హై ప్రయార్టీగా మారిపోయింది. టెక్ హబ్‌గా మార్చేందుకు దిగ్గజ కంపెనీలకు రెడ్‌కార్పెట్ పరుస్తూనే.. పారిశ్రామిక, ఫార్మా, టూరిజంపైనా ప్రత్యేక దృష్టి సారించింది. ఈ రంగం ఆ రంగం అని తేడా లేకుండా అన్ని రంగాల్లో సాగర నగరానికి కొత్త వెలుగులు అద్దేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఫైనల్‌గా విశాఖ చుట్టూ అభివృద్ధి.. రాష్ట్రానికి ఎంతో మేలు చేస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

## ముఖ్యమంత్రి సారూ..! నేను గుర్తున్నానా..

**నా సాయం అప్పుడే మరిచారా?**

**బాసర ట్రిపుల్ ఐటీలో ఆందోళనలు కొనసాగుతున్న సమయంలో విద్యార్థులకు మద్దతుగా రైతు సహాయ సాకారాలను గుర్తించి మన ప్రభుత్వం వస్తే అన్ని విధాల ఆదుకుంటామంటూ హామీ ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి.**



ముఖ్యమంత్రి సారూ.. నమస్తే.. నేను గుర్తున్నానా.. మీరు ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో.. బాసర ట్రిపుల్ ఐటీ ఆందోళన ఉవ్వెత్తున సాగుతున్న సమయంలో మీరు నా సాయమే తీసుకున్నారు. అప్పుడు మీరు నా ట్రాక్టర్ ఎక్కి విద్యార్థుల ఆందోళనకు మద్దతుగా బాసర ట్రిపుల్ ఐటీ చేరారు. విద్యార్థుల పక్షాన పోరాటం చేసేందుకు ఛలో ట్రిపుల్ ఐటీ అంటూ గర్జించి.. యూనివర్సిటీ గోడలు దూకి ఆందోళనలో పాల్గొన్నారు. అంటూ నిర్మల్ జిల్లాకు చెందిన ఓ వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వీడియో సందేశాన్ని పంపారు. బాసర ట్రిపుల్ ఐటీలో ఆందోళనలు కొనసాగుతున్న సమయంలో విద్యార్థులకు మద్దతుగా రైతు సహయ సాకారాలను గుర్తించి మన ప్రభుత్వం వస్తే అన్ని విధాల ఆదుకుంటామంటూ హామీ ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి.. రేవంత్ రెడ్డి, సీఎం అయి ఏడాది కాలం గడిచింది. కానీ తనకు మాత్రం న్యాయం జరగలేదంటూ.. ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. రైతులందరికీ సాయం చేసినా, తనకు రైతు భరోసా కల్పించలేదని, రైతు రుణమాపి కూడా కాలేదంటున్నారు. దయచేసి తన గోడు పట్టించుకుని న్యాయం చేయండి సర్ అంటూ నిర్మల్ జిల్లాకు చెందిన రైతు వీడియో విడుదల చేసి తన గోడును చెప్పుకున్నాడు. ఇప్పుడా వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నిర్మల్ జిల్లా బాసర మండలం లాబ్ది గ్రామానికి చెందిన సిందే పీరాజీ అనే రైతు రుణమాఫీ కాకపోవడంతో ఆవేదన చెందుతూ ఓ వీడియో విడుదల చేశాడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుగా తాను చేసిన సహాయాన్ని వివరిస్తూ, తనకు పరోపకారం చేయాలని ఆ వీడియోలో విజ్ఞప్తి చేశాడు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి.. ప్రతిపక్షంలో పీసీసీ ఛీఫ్ గా ఉన్న సమయంలో రెండేళ్ల క్రితం బాసర ఆర్జీయూకేటి విద్యార్థులు నిర్వహిస్తున్న ఆందోళనకు మద్దతుగా ట్రిపుల్ ఐటీలోకి గోడదూకొచ్చి విద్యార్థులకు మద్దతు తెలిపారు. ఆ సమయంలో యూనివర్సిటీ వరకు అతి కష్టం మీద తీసుకెళ్లింది తానేనని.. తన ట్రాక్టర్ పైనే రేవంత్ రెడ్డిని తీసుకెళ్లానని.. ఆ సాయానికి ప్రతిపలం ఆశించలేదని, ఇప్పుడు సీఎం గా రాష్ట్రాన్ని పాలిస్తున్న రేవంత్ రెడ్డి సర్.. తాను చేసిన సాయాన్ని గుర్తించి న్యాయం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రైతు రుణమాఫీ పథకంలో తన పంట రుణమాపి కాలేదని.. సీఎం రేవంత్ తనకు న్యాయం చేయాలని కోరాడు.

# ఏపీలో భారీ వర్షాలు

## వచ్చే 3 రోజుల వాతావరణం

**ఫెంగల్ తుఫాన్‌తో ఇబ్బందులు పడిన దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల వైపు వచ్చిన అల్పపీడన ప్రభావం రాష్ట్రంపై పెద్దగా ఉండదని వాతావరణ శాఖ తెలిపింది. మరి**



**ఏపీలో వచ్చే 3 రోజులు వాతావరణ సూచనలు ఇలా..**

గల్ఫ్ ఆఫ్ మన్నార్, పరిసర ప్రాంతాలపై కేంద్రీకృతమైనున్న బాగా గుర్తించబడిన అల్పపీడన ప్రాంతం దీని అనుబంధ ఉపరితల ఆవర్తనం మధ్య ట్రోపో ఆవరణం వరకు విస్తరించి కొనసాగుతోంది. ఈ బాగా గుర్తించబడిన అల్పపీడనము పశ్చిమ–వాయువ్య దిశగా దక్షిణ తమిళనాడు వైపు కదులుతూ వచ్చే 12 గంటల్లో క్రమంగా బలహీనపడే అవకాశం ఉంది.

**వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు:**

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం:– ఈరోజు:–** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

**రేపు, ఎల్లుండి:–** వాతావరణం పొడిగా ఉండే అవకాశముంది

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్:– ఈరోజు:–** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది

**రేపు, ఎల్లుండి:–** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

**రాయలసీమ:– ఈరోజు:–** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

**రేపు, ఎల్లుండి:–** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

## పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని

# సిపిఎం నిరసన

**కె పి నారాయణ స్వామి**

**ఆలూరు డిసెంబర్ 12 సూర్య న్యూస్** రాష్ట్ర వ్యాప్తంగా పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని సిపిఎం ఆలూరు ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ నందు సిపిఎం సీనియర్ నాయకులు కే పి నారాయణస్వామి అధ్యక్షతన నిరసన కార్యక్రమం





జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం ఆలూరు ప్రాంతీయ కన్వీనర్ పి హనుమంతు నాయకులు షాకీర్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అవలంబించిన విధానాలనే కూటమి ప్రభుత్వం కూడా అవలంబిస్తుందని గత ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా ప్రజలపై విద్యుత్ బారాలు మోపడం సరైనది కాదని వారన్నారు ,.గత ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచితే రాష్ట్ర వ్యాప్తంగా బాదుడే బాదుడని ప్రచారం చేసి ప్రస్తుతం అధికారంలో ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం సిగ్గు లేకుండా ట్రూ అప్ చార్జీలు,,సర్దుబాటు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ పేరుతో విద్యుత్ చార్జీలను పెంచారని వారు విమర్శించారు .అసలు కంటే కోసరే అధికంగా జనం పై భారాలు పడుతున్నాయని అక్టోబర్లో వచ్చిన బిల్లు కంటే 40 శాతం బిల్లులు అధికంగా రావడం దారుణం అని కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు పెట్టుకున్న ఆశలు వమ్ము చేశారని వారన్నారు.గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతామని చెప్పిన చంద్రబాబు ఆ పని చేయకుండా ప్రజలపై కరెంటు చార్జీల మోపడం జరిగిందని వారన్నారు.అధికారంలో లేనప్పుడు ఒక మాట అధికారులకు వచ్చిన తర్వాత మరొక మాట మాట్లాడం సరికాదన్నారు.ఈ భారాలను తక్షణమే ఉపసంహరించుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆలూరు సిపిఎం ప్రాంతీయ కమిటీ సభ్యుడు కే కృష్ణమూర్తి, మైనా, అగ్రహారం వీరన్న, కృష్ణ, ఆటో యూనియన్ నాయకులు శీను, నాగరాజు ,శివ తదితరులు పాల్గొన్నారు.

## కామధేను బెస్ట్ ఫాదర్ అవార్డుఅందుకున్న

# డాక్టర్ అంబుల మనోజ్

**మనోజ్ పై ప్రశంసల వర్షం కురిపించిన శ్రీకృష్ణ యాదవ సంఘం**
**రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్**

**ముదినేపల్లి డిసెంబర్ 12 సూర్య న్యూస్** విశ్వగురు వరల్డ్ రికార్డ్సు సీ.ఈ.ఓ. ఎస్.రాంబాబు చే కామధేను నేషనల్ బెస్ట్ ఫాథర్ గా డాక్టర్ అంబుల మనోజ్ కీ అవార్డు



ఇవ్వటం అంధ్రప్రదేశ్ రాష్ట్రం గర్వించదగ్గ విషయమని పేదలకు వైద్యం చేస్తూ నీతిగా,నిస్వార్థంగా, పేదవారికి సహాయం చేస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం తనకు వున్న ఆస్తులు, బంగారం,అమ్మి 40 లక్షల రూపాయలు రాజధానిలో వివిధ కార్యక్రమాల అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నాయుడు కి అందజేసి ప్రశంసలు పొందుతూ రాజధాని అభివృద్ధి కోసం తొలి అడుగులు వేస్తున్న డాక్టర్ మనోజ్ ముదినేపల్లి లో ఉండటం దినేపల్లి ప్రజలు గర్వించదగ్గ వ్యక్తి అని శ్రీకృష్ణ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అంబుల మనోజ్ ను దుస్సాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శ్రీకృష్ణ యాదవ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సంధ్య థియేటర్ ఘటన మరవకముందే

# మరో ఘటన చోటుచేసుకుంది

**శవం ముందు సినిమా ఆడించిన యజమాన్యం**
**వ్యక్తి చనిపోయిన విషయం తెలిసి కూడా సినిమా ఆడించిన యాజమాన్యం**
**వ్యక్తి మరణం పై ఎన్నో రకాల అనుమానాలతో ప్రజల్లో చర్చ**
**వైసీపీ నాయకుల జోక్యంతో బాధిత కుటుంబాలకు 3లక్షలు సెటిల్మెంట్.**
**ఆదివారం టికెట్ కౌంటర్ వద్ద యాజమాన్యానికి అభిమానులకు మధ్య ఘర్షణ**

**రాయదుర్గం డిసెంబర్ 12 సూర్య న్యూస్** పుష్పటు సినిమా చూస్తుండగా ఒక వ్యక్తి అనుమాన స్థితిలో మృతి చందడం పై ప్రజల్లో చర్చనీయ అంశంగా మారింది.ఈ ఘటన రాయదుర్గం పట్టణంలోని ప్యాలెస్ సినిమా థియేటర్లో చోటుచేసుకుంది.రాయదుర్గం






మండలం ఉడేగోళం గ్రామానికి చెందిన మధ్యాహ్నప్ప అనే వ్యక్తి వ్యవసాయ కూలీ చేసు కుంటూ జీవించే వాడు పుష్ప టు సినిమా రిలీజ్ కావటంతో అల్లు అర్జున్ వీరి అభిమాని అభిమా నంతో సినిమా తిల కించడానికి ప్యాలెస్ సినిమా థియేటర్ కు చేరుకొని సినిమా చూ స్తుండగా అనుమాన స్థితిలో మృతి చెందాడు. వీర అభిమాని కావడం తో అల్లు అర్జున్ మూవీ తిలకిస్తున్న సమయంలో అభిమానంతో గట్టిగా కేకలు వేస్తూన్నాడని విషయం తెలుసుకున్న థియేటర్ యజమాన్యం అతని మందలించి కుర్చీలో కూర్చోబెట్టారు .మరల అదేవిధంగా పెద్ద పెద్దగా కేకలు వేయడంతో థియేటర్లోని సిబ్బంది ఒకరు అతన్ని గట్టిగా తోయడంతోనే మరణించాడని ప్రేక్షకుల్లో చర్చనీయాంశంగా మారింది.కుటుంబీకులు సినిమా థియేటర్ వద్దకు చేరుకుని వ్యక్తి చనిపోయిన కూడా సినిమా ఆడిస్తున్నారు అంటూ వాగ్వివాదం చేసారు. పోలీసుల జోక్యం తో సినిమాను రద్దు చేశారు.ఉదెగోళం లోని గ్రామ పెద్దలు, కొందరు వైసీపీ నాయకుల చోక్యంతో బంధువులకు, సినిమా యజమాన్యం తో బాధితులకు చనిపోయిన వ్యక్తి ప్రాణం ఖరీదు 3 లక్షల కు సెటిల్మెంట్ కుదిర్చారు.ఇందులో అధికారులు కూడా ముడుపులు ముట్టాయని ప్రజల్లో చర్చ సాగుతోంది.ఈ ఘటనతో థియేటర్ వద్ద సోమవారం రాత్రి భారీగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసుల జోక్యంతో గొడవ సద్దుమణిగింది.అకస్మిక మృతి పై పోలీసులు లోతైన విచారణ చేయడం లేదని బాదితులు అసహనం వ్యక్తం చేశారు.బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు సీఐ జయ నాయక్ తెలిపారు.

# భూ సమస్యలు పరిష్కారం కోసమే గ్రామ రెవెన్యూ సదస్సులు

**దుత్తలూరు డిసెంబర్ 12 సూర్య న్యూస్** భూమి కలిగిన ప్రతి రైతుకు పొలము యొక్క కొలతలు, పేర్లు, మరియు భూ ఆక్రమణలు వంటి సంబంధించిన తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా భూ రీ సర్వే అనే కార్యక్రమం ద్వారా భూ సమస్యలకు సంబంధించి పరిష్కార మార్గం చూపడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం గ్రామ రెవెన్యూ సదస్సు సమావేశాలు జరుగుతున్న క్రమంలో గురువారం దుత్తలూరు మండలం పాపంపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ వై నాగరాజు మాట్లాడుతూ, ప్రస్తుతం దుత్తలూరు మండలంలో జరుగుతున్న గ్రామ రెవెన్యూ సదస్సు కార్యక్రమాల్లో భాగంగా భూమి కలిగిన ప్రతి రైతు వారి పొలానికి సంబంధించిన ఏవైనా లోటు పాట్లు



ఉంటే వెంటనే ఆయా గ్రామాల్లో జరుగుతున్న భూ రీ సర్వే సదస్సు కార్యక్రమాల్లో పాల్గొని అర్జీల ద్వారా సమస్యలను తెలియజేసి మీ పొలాల యొక్క సమస్యలను పరిష్కరించుకోవాలని తెలియజేశారు. అలాగే ఈ రోజు జరిగినటువంటి భూ రీ సర్వే కార్యక్రమాని గ్రామంలోని రైతులు పాల్గొని అర్జీలను అందజేయడం జరిగిందని అన్నారు.అలాగే రైతుల నుంచి వచ్చిన ప్రతి అర్జీలను పరిశీలించి పరిష్కరిస్తానని తెలిపారు. అదేవిధంగా 13వ తేది నందిపాడు గ్రామ సచివాలయంలో భూ రీ సర్వే కార్యక్రమం ఉంటుందని అన్నారు.అనంతరం మండలంలో నేడు జరగనున్న గ్రామ రెవెన్యూ సదస్సు కార్యక్రమాలల్లో రైతులు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

**జనసేన పార్టీ కార్యాలయంలో ప్రజల సమస్యల సత్వర పరిష్కార వేదికలో పాల్గొన్న**

## ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 12 సూర్య న్యూస్** మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో అయ్యా సమస్యల సత్వర పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు




సామాన్య ఉదయభాను సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దార్శనికత కలిగిన మన జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలోని జనవాణి కార్యక్రమంలో నాయకత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేసే ఈ చొరవ రాజకీయాలు ఎలా ఉండాలనే దానికి ఒక ఉజ్వల ఉదాహరణ పారదర్శకత జవాబుదారీతనం మరియు ప్రజా సంక్షేమం పట్ల నిజమైన శ్రద్ధ జనసేన పార్టీ లక్ష్యం జనవాణి ద్వారా రాష్ట్రంలోని నలుమూలల నుండి వివిధ సమస్యలతో వచ్చే ప్రజలకు, వారు దీర్ఘ కాలంగా ఎదుర్కొంటున్న ప్రజా మరియు వ్యక్తిగత సమస్యలను సత్వరం పరిష్కరించే విధంగా ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పౌరులు తమ సమస్యలను చెప్పుకోవడానికి, పరిష్కారాలను వెతకడానికి మరియు నేరుగా జనసేన పార్టీ నాయకత్వంతో కనెక్ట్ అవ్వడానికి జనవాణి కార్యక్రమం ఒక శక్తివంతమైన వేదికగా నిరూపించబడింది. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా పాల్గొనడం ద్వారా ప్రజల రోజువారీ సమస్యలను పరిష్కరించడంలో మరియు స్పష్టమైన పరిష్కారాలను అందించడంలో ఆయన నిబద్ధతను తెలియచేస్తుంది.ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి, లీగల్ సెల్ ప్రతినిధి వీర రాఘవులు పాల్గొన్నారు.

# రైతు పోరాటానికి తరలిరండి

**జిల్లాలోని అన్ని మండలాలను కరువుమండలాలుగా ప్రకటించాలి**
**ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చెల్లించాలి ఎకరాకు 50వేలు నష్టపరిహారం చెల్లించాలి**
**వైఎస్సార్సీపీ ఐటీ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి**

**గుంతకల్లు/గుత్తి డిసెంబర్ 12 సూర్య న్యూస్ :** గుత్తి పట్టణంలో ని వ్యవసాయ కార్యాలయం వద్ద వైఎస్సార్సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో



జిల్లా అధ్యక్షుడు వై. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో రైతాంగం పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఈ ఏడాది ఖరీఫ్‌లో అతివృష్టి, అనావృష్టి కారణంగా రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారు. పండిన కొద్దిపాటి పంటలకు కూడా గిట్టుబాటు ధర అందడం లేదు,ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో వ్యాపారులు, దళారులు కుమ్మక్కయ్యారు. వరి, మొక్కజొన్న, వేరుశనగ, పత్తి ఇతరత్రా పంటలకు మద్దతు ధర ప్రకటించినా అందుకు అనుగుణంగా అమ్ముకునే పరిస్థితి లేదు. గత ఏడాది వరి ధాన్యం క్వింటాల్ ధర రూ.2700 నుంచి రూ.2800 ఉంటే ఇప్పుడు రూ.1700 వరకు మాత్రమే పలుకుతోంది. అందుకే రైతాంగం తరపున వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్యాచరణ ప్రకటించారు. నేడు ఉదయం 10 గంటలకు అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం నుంచి కలెక్టరేట్‌కు ర్యాలీగా బయలుదేరి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి రైతు సమస్యలు తీర్చమని కోరతాము.ఈ సమావేశానికి జిల్లా రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొని సంగిభావం తెలపాలని కోరాడు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ఐటీ సోషియల్ మీడియా నాయకులు బ్రహ్మ రెడ్డి, వరధరాజులు, సుబ్బయ్య, ఆచారి, జ్ఞానేశ్వర్ రెడ్డి, వేంకటేశ్వర్ తదితరులు పాల్గోన్నారు.

## లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన...

# ఆచార్య శివకుమార్ స్వామి

**హిందూపురం డిసెంబర్ 12 సూర్య న్యూస్ :** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీ దుర్గా పాపనానే శ్వర రఘునాథ ఆలయాన్ని గురువారం పొద్దుటూరు కు చెందిన ఆచార్య శివకుమార్ స్వామి సందర్శించారు. స్వామి వారికి ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ సాధారణ



స్వాగతం పలికి ఆలయ విశిష్టతను గూర్చి వివరించారు, అమ్మవారికి ప్రత్యేక అలంకరణ గావించి వేద పండితుల వేదమంత్రాలు నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విష్టతను గూర్చి తెలుసుకున్న ఆచార్య శివకుమార్ స్వామి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయ అర్చకులు స్వామివారికి దుశాలలతో సన్మానం గావించారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, రిటైర్డ్ సెరికల్చర్ ఆఫీసర్ శంకరప్ప, పారిశ్రామికవేత్త శ్రీనివాస్ రెడ్డి,ఓమా వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు పోరు బాట పోస్టర్ల విడుదల చేసిన దీపిక వేణు

**హిందూపురం డిసెంబర్ 12సూర్య న్యూస్** రైతు సంక్షేమమే ధ్యేయంగా 13 న వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రైతు పోరు బాట కార్యక్రమం పోస్టర్లు విడుదల చేశారు.నేడు పుట్టపర్తి కి చేరుకొని కలెక్టర్ ని కలిసి రైతు సమస్యలపై వై



యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేయనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను హిందూపురం నియోజకవర్గం సమన్వయకర్త దీపిక చేతుల మీదుగా గురువారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ జబివుల్లా, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జులు, మండల,వార్డు కన్వీనర్లు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్లకు బ్యాగులు పంపిణీ చేసిన ఈఎంసీ ఫౌండేషన్

**దుత్తలూరు డిసెంబర్ 12 సూర్య న్యూస్** దుత్తలూరు మండల పరిధిలోని ఎడ్వమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు తిరుపతి జిల్లా గూడూరు మండలం రెడ్డిగుంట



గ్రామంలో గల ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థన కార్యక్రమం జరి గిన నేపథ్యంలో ఆరాధన అనంతరం గ్రామాలలో సేవ చేస్తున్న పాస్టర్లకు ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ గారి చేతుల మీదుగా బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ గ్రామాలలో సేవ చేస్తున్న సంఘ కాపరులకు మరియు అనేక ప్రార్థనా మందిరాల్లో బ్యాగులు పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరియన్ కుమార్, పాస్టర్ సుధాకర్, పాస్టర్ అనిల్, బ్రదర్ చంద్రన్న, బ్రదర్ రవి, మరియు సంఘస్థుల, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అవినాష్ రెడ్డికి చలో కడప ఆహ్వానం

**డిసెంబర్ 15వ తేదీ జరగబోవు బహిరంగ సభ విజయవంతం చేయాలి**

**పులివెందుల డిసెంబర్ 12 సూర్య న్యూస్** పులివెందుల భాకరాపురం లో జగన్ క్యాంపు కార్యాలయంలో గురువారం ఎంపీ అవినాష్ రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించగా జమియత్ ఉలుమా ఎ హింద్ జిల్లా అధ్యక్షులు హమీద్ హుస్సేన్ ఆదేశానుసారం పులివెందుల ముస్లిం సోదరులు మరియు ప్రెసిడెంట్ మౌలానా అబ్దుల్లాహ్ డిసెంబర్ 15వ తేదీ ఆదివారం రోజు జరగబోయే బహిరంగ సభకు తప్పనిసరిగా హాజరు కావాలని ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైసిపి నాయకులు నూరుల్లాహ్ విలేకరులతో మాట్లాడుతూ యం.పి అవినాష్ రెడ్డి బహిరంగ సభకు ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుంచి లక్షలాది ప్రజలు మతాలకు పార్టీలకు అతీతంగా కేవలం రాజ్యాంగ సంరక్షణ, దేశ ప్రజల సమానత్వం, దేశ అభివృద్ధి, జాతీయ ఐక్యతే ఎజెండాగా సుమారు 5లక్షల జనాభా జమ అయ్యే విధంగా సంస్థ జాతీయ అధ్యక్షులు మౌలానా సయ్యద్ అర్షద్ మదిని పిలుపునివ్వడం జరుగుతుందని, అందుకు అనుగుణంగానే సంస్థ జాతీయ



జనరల్ సెక్రెటరీ ముఫ్తీ మాసూమ్ సాహెబ్ తనదైనశైలిలో ప్రతి జిల్లాలో పర్యటించి ముస్లిం సోదరులతో సభలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దారు అనడంలో సందేహము లేదని వివరించారు. వాటిలో భాగంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం మన భారతదేశం.. హిందువు ముస్లిములు క్రైస్తవులు ప్రతి మతం వారు వారి వారి మతాలను ఆరాధించుకుంటూనే పరస్పరం ప్రేమ అనుబంధాలతో మెలిగినప్పుడే మన దేశం సుభిక్షంలో ఉంటుందని తెలియజేస్తూ, మైనారిటీ సోదరుల ఆహ్వానం మేరకు కడపకు తప్పకుండా వస్తానని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసిపి నూర్ భాషా సంఘం అధ్యక్షులు ఓతూర్ రసూల్..మసీదు ముత్తవల్లీలు సత్తార్ ,షబ్బీర్ , బాషా, షంషూ, మౌలానా అబ్దుకలాం..హాఫీజ్ రజాక్ , ఖయూం, ఖాదర్ బాషా, ఇలియాస్, బిలాల్, పలు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం 13 డిసెంబర్, 2024

### ఆలపాటి రాజా కి ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబుకి

# ఘనంగా స్వాగతం

**స్వాగతించిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు**

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్12 సూర్య న్యూస్ :** విజయవాడ రూరల్ ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో విజయవాడ రూరల్



మండలం గొల్లపూడిలో గురువారం సాయంత్రం నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల ఆత్మీయ సమావేశాన్ని పురస్కరించుకుని గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి మాజీమంత్రి వర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా) శాసనమండలి సభ్యులు శ్రీ పరుచూరి అశోక్ బాబు విచ్చేశారు ఈ సందర్భంగా ఆలపాటి రాజా కి ఎమ్మెల్సీ అశోక్ బాబు కి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఘనంగా స్వాగతం పలికారు. గొల్లపూడిలోని టీడీపీ కార్యాలయంలో వారితో ప్రత్యేకంగా సమావేశమై పలు అంశాలపై చర్చించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ) నియోజకవర్గ బీజేపీ ఇంఛార్జి శ్రీ నూతులపాటి బాల కోటేశ్వరరావు (బాల) పలువురు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో 30 గొర్రె పిల్లలు,2 పెద్ద గొర్రెల మృతి



**మహానంది డిసెంబర్ 12 సూర్య న్యూస్** కుక్కల దాడిలో 30 గొర్రె పిల్లలు రెండు పెద్ద గొర్రెలు మృతి చెందిన ఘటన గురువారం గాజులపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మహానంది మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన సాకలి రామకృష్ణ గొర్రెలు మేపుతూ జీవనం సాగిస్తున్నాడు. పాత శివాలయం వెనక పాకాలలో ఉన్న,గొర్రె పిల్లల వద్ద ఎవరూ లేని సమయంలో వీధి కుక్కలు దాడి చేసి చంపాయని, సుమారు రూ. లక్ష పైగా నష్టం వాటిలిందని వాపోయారు. తమని ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నారు. ఘటన స్థలానికి పశు వైద్యులు డాక్టర్ శివానంద్, వీఆర్వో జేజి బాబు చేరుకొని పరిశీలిస్తున్నారు.

### కోటి ఆధ్వర్యంలో...

## కోటి శ్రీరామ నామ మహా యజ్ఞం

**పాడేరు డిసెంబర్ 12 సూర్య న్యూస్** శ్రీరామనామ లేఖన మహా యజ్ఞముశ్రీ మహవిష్ణువుకు ఏంతో ప్రీతికరమైన ఈ మార్గశిర మాసం పురస్కరించుకొని సకలశు



భములనిచ్చు శ్రీ రామ నామ లేఖన మహ యజ్ఞం మన సుంద్రుపుట్టు రామాలయం దేవాలయంలో ప్రారంభించడం జరిగిందని కోడా కోటి బాబు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 108 శ్రీరామ నామములు కార్డులు దేవాలయంలో 40 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా అందించడం జరిగిందన్నారు. దేవాలయంలో కుర్చుని భక్తి శ్రద్ధలతో శ్రీరామ నామములను వ్రాసి స్వామి వారి కృపకు అందించడం జరిగిందని అన్నారు. 108 శ్రీరామ నామములు కార్డులు అయోధ్య లోని శ్రీ బాల రాముని మందిరంలో సమర్పించడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలోవిద్యార్థులు భక్తులు పాల్గొన్నారు.

### నూతన 108 వాహనాన్ని ప్రారంభించిన

## ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



**చర్ల డిసెంబర్ 12 సూర్య న్యూస్ :** తెలంగాణ ప్రజా ప్రభుత్వ సహకారంతో ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరోగ్యం-వారి సంరక్షణే ధ్యేయంగా జిల్లా వైద్యశా శాఖ ,ఐటీడీఏ పీవో రాహుల్ సమన్వయంతో భద్రాచలం నియోజకవర్గం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు చర్ల మండల పరిధిలోని సత్యనారా యణపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన 108 వాహనాన్ని రిబ్బన్ కట్ చేసి సేవలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వం వైద్యాధికారులు డాక్టర్ దివ్య ,నగేష్ తోపాటు సంబధిత అధికారులు, స్థానిక మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, హాస్పిటల్ సిబ్బంది బాబూరావు,ఉమారాణి, శ్రీదేవి తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఏపిటిఆర్ఏ

## వనబోజన కార్యక్రమం

**పాడేరు డిసెంబర్ 12 సూర్య న్యూస్ :** హుకుంపేట మండలపరిదీ అడ్డారిమెట్ట బ్రిడ్జి వద్ద ఆంధ్ర ప్రదేశ్ గిరిజన విలేకరుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన




డివిజన్ స్థాయి వనభోజన కార్యక్రమం విజయవంతం అయింది. 11 మండలాల్లో పనిచేస్తున్న విలేకరులు అత్యధికంగా హాజరయ్యారు. పి.దుర్గారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి పలువురు మాట్లాడుతూ నిత్యం వార్తలు సేకరించడంలో బిజీగా ఉండే సందర్భంలో ఒక్కరోజు మనసు యొక్క ప్రశాంతత కోసం ఏర్పాటు చేసినఆత్మీయ కలయిక వన భోజన కార్యక్రమం చాలా ఆనందాయకంగా వుందని, అలాగే విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యలు, మీడియాపై దాడులను సమిష్టిగా ఉండి పోరాటం చేయాలని అన్నారు. అందరూ ఐక్యతతో కలిసిమెలిసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి మీడియా మిత్రులు 11 మండలాల నుంచి మీడియా మిత్రుడు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో రాయదుర్గం రాకెట్-ప్రభుత్వ విప్ కాల్వ

**రాయదుర్గం డిసెంబర్ 12 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలల్లోనే రాయదుర్గం అభివృద్ధి పథంలో ముందంజలో దూసుకెళ్తాందని ఎమ్మెల్యే ఆశాభవన్ వ్యక్తం చేశారు. గురువారం రాయదుర్గం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాయదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పాలనతో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాయదుర్గం పై ప్రత్యేక శ్రద్ధతోపాటు దుర్గం అంటేనే తనకు ఎంతో ఇష్టమని వెల్లడించారు. రాయదుర్గం నియోజకవర్గం లోని నేమకల్లు ప్రజా వేదికలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అర్హనీయమన్నారు.జీడిపల్లి బైరవద్వీప పథకం, 968 కోట్లతో కృష్ణా జలాలతో గుంతకల్ గ్రామంలో బొమ్మనహాళ్, డి హీరో హాల్ మండలాల్లోని గ్రామాలలో సస్యశ్యామలం చేయడమే ధయమన్నారు తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణ పనులకు 600 కోట్లతో పూర్తి చేసేందుకు చేస్తున్నట్లు వెల్లడించి తెలిపారు.రాయదుర్గం మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులతో అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు .గడిచిన ఆరు నెలల్లోనే రాయదుర్గం దశలవారీగా అభివృద్ధి పథంలో దూసుకు వెళ



తుందని వివరించారు, రాయదుర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బాధ్యత వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ 50వేలకు పైగా సభ్యత్వ నమోదులు చేయడం గర్వకారణం అన్నారు, ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

## తెలంగాణకు ఇసుక అక్రమ రవాణా చేస్తున్న లారీల పట్టివేత

**జగ్గయ్యపేట డిసెంబర్ 12 సూర్య న్యూస్** చిల్లకల్లు పోలీసు స్టేషన్ యస్ఐ సూర్య శ్రీనివాస్ గురువారం వాహనాల తనిఖీలో భాగంగా నేషనల్ హైవే సమీపంలో గల



పెట్రోల్ బంకు వద్ద ఒవర్ లోడుతో వస్తున్న తెలంగాణ పేరుతో రిజిస్ట్రేషన్ కాబడిన లారీలను తనిఖీలు చేయగా, వాటిలో ఆరు లారీలలో ప్రభుత్వ ఉచిత ఇసుక వాహనాలను తరలిస్తున్నట్లు గుర్తించామని ఎస్సై తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాటిని సీజ్ చేసిన్నట్లు తెలుస్తోంది.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజల కోసం ప్రభుత్వ ఉచిత ఇసుకను అందించాలనే లక్ష్యాన్ని కొందరు తెలంగాణకి తరలిస్తూ,ప్రభుత్వ పెద్దల పేరు చెప్పుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారనే వాదనలు ప్రజలు నుండి బలంగా వినిపిస్తున్నాయి.దీనితో ప్రభుత్వ ఉచిత ఇసుకను తెలంగాణ తరలిస్తున్న తెలంగాణ వాహనాలను పట్టుకోవడం పట్ల పలువురు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇటువంటి వాటిని ప్రోత్సాహించకుండా,ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తూ,అక్రమ ఉచిత ఇసుకను రాష్ట్ర సరిహద్దులను దాటిస్తున్న ఎంతటి వారినైన ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు.

### ఈఎంసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## పేదలకు దుప్పట్లు పంపిణీ

**దుత్తలూరు డిసెంబర్ 12 సూర్య న్యూస్** దుత్తలూరు మండల పరిధిలోని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు మనుబోలు మండలం బద్దవోలు, పేదూరు మరియు చెర్లోపల్లి గ్రామాలలో నివసిస్తున్న ప్రార్ధనా మందిరంలోని సంఘ విశ్వాసులకు పాస్టరమ్మ సునీతమ్మ, పాస్టర్ మనోజ్, పాస్టర్ జాన్ పాల్, శీతాకాలం సందర్భంగా పేదలకు దుప్పట్లు



పంపిణీ చేయాలని ఈఎంసీ ఫౌండేషన్ వారిని సంప్రదించగా వెంటనే వారు స్పందించి గురువారం దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ అన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలకు , వృద్ధులకు చలి తీవ్రతను బట్టి వారికి దుప్పట్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. అనంతరం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రీస్తు జన్మదినాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సుధాకర్, పాస్టర్ మరియన్ కుమార్, బ్రదర్ రవి పాల్గొన్నారు.

### అకారణంగా తొలగించిన మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులను

## వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

**సిఐటియు వత్సవాయి మండల కార్యదర్శి బి.రాము**

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 12 సూర్య న్యూస్** జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి జిల్లా పరిషత్ హైస్కూల్లో తొలగించిన మధ్యాహ్న భోజన పథకం కార్మికులను వెంటనే



విధుల్లోకి తీసుకోవాలని ఎంఈఓ నాగరాజు కి వినతి పత్రం అందజేసిన సిఐటియు నాయకులు మధ్యాహ్న భోజనం కార్మికులు మండల కార్యదర్శి బి.రాము మాట్లాడుతూ వత్సవాయి మండలం వత్సవాయి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు గత 23 సంవత్సరాలుగా మంచిగా మధ్యాహ్నం భోజనం వండుతూ పిల్లల నుంచి ఎటువంటి ఫిర్యాదులు లేకపోయినా మధ్యాహ్నం భోజన పథకం కార్మికులుగా పనిచేస్తున్న చంద్రగిరి లక్ష్మీనారాయణ చంద్రగిరి సరస్వతి చంద్రగిరి నరసమ్మ, చల్ల నాగమణి కార్మికులను తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక రాజకీయ దురుద్దేశంతో తొలగించారని మా ప్రభుత్వం వచ్చింది మా వాళ్లను పెట్టుకుంటామని తొలగించడం దారుణం అని అధికారులు వెంటనే స్పందించి వారిని విధుల్లోకి తీసుకోవాలని లేదంటే మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు టెంట్ వేసి ఆమరణ దీక్ష సైతం చేయడానికి సిద్ధంగా ఉన్నామని దీనిపై అధికారులు వెంటనే కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యములుపై కార్యక్రమము

**దేవరపల్లి డిసెంబర్ 12 సూర్య న్యూస్** మంగళవారం నాడు దేవరపల్లి మండలపరిషత్ కార్యాలయము నందు సుస్థిర అభివృద్ధి లక్ష్యములు కార్యక్రమము నిర్వహించినారు. ఈ



కార్యక్రమమును మండల పరిషత్ అధ్యక్షులు శ్రీ కెవికె దుర్గారావు ప్రారంభించినారు . ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ యస్ వేణుగోపాల రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది ఆరోగ్య శాఖ రూరల్ వాటర్ సర్వీసెస్ ఏఈ మండల పరిషత్ ఈవో పి ఆర్ అండ్ ఆర్ డి మరియు వెలుగు ఏఈ నాగలక్ష్మి ఆరోగ్య శాఖ మరియు ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో పావర్టీ విలేజెస్ గురించి మరియు ఆరోగ్యవంతమైన గ్రామాల యొక్క విధి విధానాలు గ్రామాల్లో నీటి సమృద్ధి మార్గములు గ్రామాలను పరిశుభ్రమైన పచ్చనైన గ్రామాలుగా తీర్చిదిద్దడం స్వయం సమృద్ధి సదుపాయాలు గల గ్రామాలు నిర్మించడానికి మరియు సామాజిక న్యాయము మరియు సామాజిక భద్రత కలిగిన గ్రామాలుగా రూపొందించడానికి సుపరిపాలన అందించే గ్రామాలుగా తీర్చిదిద్దడం వంటి లక్ష్యముగా వాటికి సంబంధించిన అంశాలు గూర్చి మండల స్థాయి అధికారులకు మరియు పంచాయతీ కార్యదర్శులకు సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ శిక్షణ కార్యక్రమాలు ఆరు రోజులు పాటు మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహిస్తారు.

### కాకినాడ సెజ్ సీపోర్టులను బెదిరించి లాక్కున్నారు రైతులకు

# టీడీపీ ద్వారానే న్యాయం : మాజీ ఎమ్మెల్యే వర్మ

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 12 సూర్య న్యూస్** గన్నులు చూపించి బెదిరించి భయపెట్టి కాకినాడ సెజ్, సీపోర్టులను వాటాలుగా విభజించి మాజీ సీఎం వైఎస్ జగన్ తన బినామీలకు ధారాదత్తం చేసి రైతులకు అన్యాయం చేశారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అప్పటి వైసీపీ పాలనపై విరుచుకుపడ్డారు. సెజ్ కోసం సేకరించిన సుమారు 2000 ఎకరాల డీ నోటిఫికేషన్ భూమిలో 14 ఎకరాల భూమిని అప్పటి మంత్రి తుని ఎమ్మెల్యే దాడిశెట్టి రాజా కొనుగోలు చేసింది వాస్తవం కాదా అని వర్మ ప్రశ్నించారు. తమ టీడీపీ ప్రభుత్వం రైతులకు పెట్టేదే గాని వారిని దోచుకునేది కాదని వారిపై మండిపడ్డారు. గురువారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో కాకినాడ సెజ్, సీపోర్ట్ గురించి తమ కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆయన ఖండించారు. తమ ప్రభుత్వం రైతులకు ఏ విధంగా న్యాయం చేసిందో చేయనుందో తెలియజేసేందుకు వైసీపీ నేతలైన దాడిశెట్టి రాజా, వంగా గీత, కురసాల కన్నబాబులకు ఛాలెంజ్ చేశానని అయినా వారు దాన్ని స్వీకరించలేదన్నారు. సెజ్ రైతులకు ఎకరాకి 10 లక్షలు పరిహారం ఇస్తే చాలని అప్పటి



మంత్రి రాజా సమక్షంలో జీవోను రిలీజ్ చేశారని ఇప్పుడు దానిపై ఆయన గగ్గోలు పెట్టడం ఏంటంటూ ప్రశ్నించారు. సెజ్ రైతుల భూములను దాడిశెట్టి లాంటివారు చాలామంది దోచుకున్నారని వారందరినీ వెలికి తీస్తానని వర్మ చెప్పారు. యనమల మంత్రిగాను తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అమ్మిన భూములకు సుమారుగా 8వేల ఎకరాలకు గాను 160 కోట్లు ఇచ్చిన ఘనత అప్పటి సీఎం చంద్రబాబు అని చెప్పారు. టీడీపీ, చంద్రబాబు ఎల్లప్పుడు రైతుల పక్షపాతిగా ఉంటామని త్వరలోనే రైతులకు పరిహారం ఇచ్చేందుకు కమిటీ ఏర్పాటు చేసి దోషులను శిక్షించి రైతులకు న్యాయం చేస్తామన్నారు. అలాగే అరవిందో కాలుష్యం నుంచి మత్స్యకారులను ఆదుకుంటామని చెప్పారు. సెజ్, సీపోర్ట్ ఏ విధంగా జగన్ రెడ్డి అండ్ గ్యాంగ్ దక్కించుకున్నారో తాను చెప్పేందుకు వర్మ సిద్ధమన్నారు. ఐదేళ్లు మంత్రిగా రాజా నిద్రపోయి నేడు రైతులపై కపట ప్రేమ, కన్నీళ్లు కార్చడం రైతులు గ్రహించాలని చెప్పారు. తమ టిడిపి ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం ఆపాలని లేనిపక్షంలో ఇంకా ఎంతమంది బినామీ దారులు రైతుల భూములు లాక్కున్నారో బహిర్గతం చేస్తానని వర్మ హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టభద్రుడు ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం, టీడీపీ నాయకులు సత్యానంద రెడ్డి, సూరిబాబు, దావీదు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## శ్రీ స్వయంభు కోనగవేశ్వర స్వామి

# పౌర్ణమి పూజ ఆహ్వానము

**పులివెందుల డిసెంబర్ 12 సూర్య న్యూస్ :** కడప జిల్లా పులివెందుల మండలం ఈ.కొత్త పల్లి గ్రామ పంచాయతీ మోట్నూతలపల్లి గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ కోనగవేశ్వర



స్వామి దివ్యక్షేత్రం నందు దాతలు మరియు భక్తుల సహకారం తో సంవత్సరం పాటు పౌర్ణమి పూజలు చేయు సంకల్పము లో భాగంగా 2022 మే నెల నుంచి పౌర్ణమి పూజలు ప్రారంభించి 2024 నవంబరు నెల వరకు అనగా 31వ నెల పాటు పౌర్ణమి పూజలు దిగ్విజయముగా పూర్తిచేసుకొని 14-12-2024 శనివారం శివభక్తుల ప్రోత్సాహంతో 32 వ నెల పౌర్ణమి పూజలు సాయంత్రం 5 గం.నుంచి గణపతి పూజ,ఏకవార పంచామృత రుద్రాభిషేకము పూజ కార్యక్రమములు సాయంత్రం 6 గంటలకు అన్నదాన కార్యక్రమం జరుగును. ప్రతిఒక్కరు ఈ పూజ కార్యక్రమము లో పాల్గొని స్వామివారి ఆశీస్సులతో మీ ఇంటిల్లిపాది అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా వుండాలని కోరుచున్నాము.

# నేటి నుండి రెవన్యూ సదస్సులు

### జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ

**పాడేరు డిసెంబరు 12 సూర్య న్యూస్ :** ఈనెల 13 వ తేదీ నుండి జనవరి 10 వతేదీ వరకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని జాయింట్ కలెక్టర్ డా.



ఎం.జె. అభిషేక్ గౌడ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలోని 22 మండలాల్లో 2969 రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతోం దన్నారు. గ్రామ సభలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారన్నారు. భూ సమస్యలు, మ్యుటేషన్లు, ఇతర రెవెన్యూ సమస్యలపై ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కార చర్యలు చేపడతామన్నారు. డివిజన్ స్థాయిలోను, జిల్లా స్థాయిలోను బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామ స్థాయిలో స్వీకరించిన ఫిర్యాదులను సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. తాహశీల్దారులు, మండల సర్వేయర్లు, వి. ఆర్. ఓలు ఆర్. ఐ. లు ఇతర రెవెన్యూ సిబ్బంది, అటవీ శాఖ అధికారులు రెవెన్యూ సదస్సులకు హాజరు కావాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు రెవెన్యూ సదస్సులలో పాల్గొంటారని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులకు మండల ప్రత్యేకాధికారులను నియమించామని చెప్పారు. డివిజన్ స్థాయిలో సబ్కలెక్టరు నియమించడం జరిగిందన్నారు. మొత్తం రెవెన్యూ సదస్సులను జాయింట్ కలెక్టర్ పర్యవేక్షింస్తారని చెప్పారు. మ్యుటేషన్ల ప్రక్రియను ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. మ్యుటేషన్లకు ఎటువంటి ఫీజులు, డబ్బులు చెల్లించవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. ప్రజలు రెవెన్యూ సదస్సులకు హాజరై భూ సమస్యలను పరిష్కరించు కోవాలని కోరారు.

## దేవరకొండ మల్లెల వాండ్లపల్లి

# జలమయం

### వర్షం కురిస్తే మడుగుల మారుతున్న ప్రధాన రహదారులు

### అదే రహదారిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తీవ్ర అవస్థలు

### ప్రజల ఆరోగ్యానికి గాలికి వదిలేసిన అధికారులు

**చిన్నగొట్టిగల్ డిసెంబర్ 12 సూర్య న్యూస్** చిన్న గొట్టిగల్లు మండలం దేవరకొండ పంచాయతీ స్థానిక మల్లెల వాండ్లపల్లి ప్రధాన రహదారి పురవీధులలో చినుకు పడితే



చిత్తడి వర్షపు నీరు చెరువుల నిండు కుండలా దర్శనమిస్తాయి. అంతేకాకుండా ఓ నాయకుడు స్వార్థానికి అక్కడ ప్రజలతో పాటు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రజలు ప్రతిరోజు చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా మల్లెల వాండ్లపల్లి గ్రామంలో డ్రైనేజీ కాలువ లేకపోవడంతో ఆ ప్రదేశం దుర్గంధ భరించింతగ మారిందన్నారు. అంతేకాకుండా అధికారులు నిబంధనలు అతిక్రమించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. వర్షాల కారణంగా అక్కడ ప్రజలు దుర్గంధపు వాసనతో మలేరియా టైఫాయిడ్ విష జ్వరాలతో అనారోగ్య పాలవుతారన్నారు. అంతేకాకుండా ప్రజాప్రతినిధులకు ముందు చూపు లేకపోవడం వల్ల ప్రజలు దుర్గంధపు నడుమ జీవనం సాగించాల్సిన దాపురించిపరిస్థితులు ఉన్నాయి. కొంతమంది కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల రోడ్డు అల్లం కావడంతో ఇండ్ల ముందర నీరు నిలుస్తుందన్నారు. ఇంత ప్రమాద పరిస్థితులు ప్రజల ఆరోగ్యానికి ముంపు వాటిలో విధంగా అక్కడ దుర్గంధపు వర్షపు నీరు నిల్వచేరి అక్కడ పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో అడవిలో ఉన్నామా జలజీవిని స్రవంతిలో ఉన్నామని అనుమానం అక్కడ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకొని డ్రైనేజీ కాలువలు మంజూరు చేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు

# పరిష్కారం చేసుకోవాలి

**హలహర్వి డిసెంబర్ 12 సూర్య న్యూస్** రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్క లబ్దిదారులు సమస్యలు పరిష్కారం చేసుకోవాలిని స్పెషల్ ఆఫీసర్



రామాంజనేయులు అన్నారు. గురువారు హలహర్వి మండలం బిలేహాల్ గ్రామంలో ప్రభుత్వం ఆదేశాలు మేరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నజ్మాబాను మాట్లాడుతూ పోలం వేరు వాళ్లు పేరు మీద ఉండాడం,సాగులో ఉన్న రైతు పేరు ఆన్లైన్లో లేకపోవడం,సాగులో ఉన్న సాబ్ డివిజన్లు లేకపోవడం,చుక్కలు భూములు వలన ఆన్లైన్ రిజిస్ట్రేషన్ కాకపోవడం,ఆన్లైన్లో ఒక్కరూ పేరు మీద ఉండి ఇంకోక్కరు పేరు మీద ఉండాడం,చనిపోయిన వారు పేర్లు ఆన్లైన్ అలాగే ఉండాడం వంటి భూ సమస్యలు ఉన్న రైతులందరూ రెవెన్యూ సదస్సులు ద్వారా పరిష్కారం చేసుకోవాలిని ఎన్డీయే కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించిందిని రైతులకు సూచించారు.ప్రతి ఒక్క రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రి సర్వేయర్ బ్రహ్మయ్య ,మండలం సర్వేయర్ మంజు భార్గవి, జూనియర్ అసిస్టెంట్ మాల్లేషు,సర్పంచ్ ఉలిగప్ప,విఆర్ఓ శ్రీవాణి,ఏఎస్ఐ చంద్ర శేఖర్,గ్రామం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గత వైసిపి భూ అవకతవకల పరిష్కారం కోసమే రెవిన్యూ సదస్సులు

### కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 12 సూర్య న్యూస్** గోకవరం మండలం కృష్ణుని పాలెంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించిన అధికారులు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జ్యోతుల నవీన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించిన నవీన్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అధికారులు మీ గ్రామాలకు వచ్చి సమస్యలను పరిష్కరిస్తారని రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు.గత వైసిపి ప్రభుత్వం లో భూ ఆక్రమణల తో అమాయక ప్రజలు రైతులు చాలా ఇబ్బంది పడ్డారని వాటిని పరిష్కరించడమే ముఖ్య ఉద్దేశంగా కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు మాట్లాడుతూ కృష్ణుని పాలెం రెవిన్యూ సర్వేనెంబర్1లో పోడు భూములను సాగు చేసుకుని రైతులు తోటలు పెంచాలని వాటికి పట్టాలను ఇప్పించవలసిందిగా



ఆయన కోరారు. అదేవిధంగా గత వైసిపి ప్రభుత్వంలో నివాస యోగ్యంకాని ఇళ్ల స్థలాలు కేటాయించారని ప్రజలు ఇళ్ల పట్టాలను తిరిగి అధికారులకు అప్పచెప్పడం జరిగిందనన్నారు. ఊరికి దగ్గరకు అనువైన ప్రదేశంలో ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిందిగా నవీన్ ను కోరిన కన్నబాబు. స్థానిక ఈ ఎమ్మార్వో సాయి ప్రసాద్ మాట్లాడుతూ రైతుల నుంచి వచ్చిన ప్రతి అర్జీకి తక్కువ సమయంలోనే పరిష్కారం చూపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో గోవిందు,క్లస్టర్ ఇంచార్జ్ లు ఉంగరాల రాము,అడపా భరత్ కుమార్, మాజీ సొసైటీ చైర్మన్ దాసరి తమ్మనదొర, మాజీ జెడ్పిటిసి పాలూరి బోసు బాబు, తంటికొండ దేవస్థానం మాజీ చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర , మలిరెడ్డి సిరి, బద్దిరెడ్డి రవి, గెడ్డం బాబు, మండిగ బాలాజీ,మండిగ గంగాధర్, గుండా శివప్రసాద్, కొంగరపు రాజు,అల్లాడ అరుణ, బోలగుండ రాజారెడ్డి,మండిగ శ్రీనివాస్, గొర్రిపూడి పోసి బాబు,సిద్ధ సురేష్, అమరా దొర, దిబ్బ శ్రీను,మిరప పండు, రైతులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగులకు కూడా 15 వేల రూపాయల

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను వర్తింప చేయాలి

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 12 సూర్య న్యూస్** శరీరంలోని మెదడు పూర్తిస్థాయిలో ఎదగకపోవడం వల్ల కండరాల బలహీనత వెన్నుపూస సక్రమంగా పనిచేయకపోవడం



ఎముకులకు దృఢత్వం లేకపోవడంతో మంచానికి మరియు వీల్ చైర్ కు పరిమితమై దుర్భర జీవితాన్ని గడుపుతూ మరొకరిపై ఆధారపడి జీవిస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మానసిక దివ్యాంగులను నెలకు 15 వేల రూపాయల ఎన్టీఆర్ పింఛన్ భరోసాలో చేర్చకపోవడం అత్యంత బాధాకరం అని ఈ మేరకు అధిక శాతం వైకల్యం కలిగి మంచానికి మరియు వీల్ చైర్ కు పరిమితమై జీవిస్తున్న మానసిక దివ్యాంగులు కూడా నెలకు 15 వేల రూపాయల ఎన్టీఆర్ పింఛన్ భరోసా లబ్ధిని పొందేందుకు అవసరమైన మెడికల్ రిపోర్టుల జారీకై కృషి చేయాలని ఈ మేరకు వినతి పత్రాన్ని కాకినాడ పట్టణ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు కి జగన్నాథపురం లోని ఆయన కార్యాలయంలో కలిసి అందించగా ఈ అంశంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ దీనిపై రాష్ట్రస్థాయి మెడికల్ అండ్ హెల్త్ ఉన్నత అధికారులకు సంబంధిత శాఖలకు తన తరఫునుండి లేఖలను పంపించి మానసిక వైకల్యం కారణంగా శరీర భాగాలు కూడా పనిచేయక తీవ్ర వైకల్యంతో ఇబ్బంది పడుతున్న వారికి 15వేల రూపాయల ఎన్టీఆర్ భరోసా పింఛను వచ్చేల చేస్తామని భరోసా ఇచ్చారు.

## హై స్కూల్ ప్లస్ స్కూల్ పేరును జిల్లా పరిషత్

# జూనియర్ కాలేజీగా మార్చాలి

### ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు వినతి పత్రం

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 12 సూర్య న్యూస్** స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జడ్పీ పిజిటి ఆంధ్రప్రదేశ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ అసోసియేషన్



ఆధ్వర్యంలో జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ కలిసి ప్రస్తుతం కొనసాగుతున్న హై స్కూల్ ప్లస్ పేరును జిల్లా పరిషత్ జూనియర్ కాలేజీ గా పేరు మార్చాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు బీవీ కామరాజ్ కుమార్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా డిప్లయ్ మెంట్ పై పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లను శాశ్విత ప్రాతిపతికిన జూనియర్ లెక్చరర్ గా నియమించాలని నాలుగు గ్రూపులను ఏర్పాటు చేసి కో ఎడ్యుకేషనల్ కాలేజీ గా మార్చాలని గత రెండు సంవత్సరాల గా ప్రస్తుతం పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయుల ద్వారా జగ్గంపేట నియోజకవర్గం అత్యుత్తమైనటువంటి ఫలితాలు సాధించడం జరిగిందని ఈ వ్యవస్థ వల్ల పేద బడుగు బలహీన వర్గాలు అయినటువంటి బాలికలు చదువు కొనసాగించడానికి అవకాశం కలుగుతుందని ఈరోజు జగ్గంపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే నెహ్రూను కలిసి వినతిపత్రం అందజేశామని అన్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే నెహ్రూ ప్రభుత్వానికి నివేదిక పంపించి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, ధర్మరాజు, నాని బాబు, సత్యవతి, రాము, లక్ష్మీనారాయణ, తపసం, సూర్యనారాయణ, అచ్చన్న తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ గిరిజన విలేకరుల సేవా సంఘం

# నూతన కార్యవర్గం ఎన్నిక

**పాడేరు డిసెంబర్ 12 సూర్య న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ గిరిజన విలేకరుల సేవా సంఘం డివిజన్ స్థాయి నూతన కార్యవర్గం ఎన్నికను సీనియర్ జర్నలిస్టు సి హెచ్ వి రమణ అధ్యక్షతన





గురువారం అడరిమెట్ట బ్రిడ్జి వద్ద జరిగింది. అధ్యక్ష కార్యదర్శులు గా పి. సూర్యారావు (ఏ ఐ ఆర్), వి రాజు (10టివి) లకు ఏకగ్రీవంగా ఎన్నుకోగ ఉపాధ్యక్షులు కె ఆనంద్(ప్రజాశక్తి) సహాయ కార్యదర్శి గా జి .కోటి బాబు (ప్రజాశక్తి), గౌరవ అధ్యక్షులు గా సి హెచ్ వి రమణ (సూర్య వెలుగు), వి.జ్యోషి (సాక్షి), పి. దేముడు బాబు (ప్రజాశక్తి), కె. దుర్గారావు (సాక్షి), కోశాధికారి గా టి. సునీల్ కుమార్ (లక్కిమిడియా సి ఇ ఓ), సహాయ కోశాధికారిగా ఎల్. ఉదయ్ కుమార్(ఆంధ్ర ప్రభ) లను ఏన్నుకోగా 16 మంది కార్యవర్గ సభ్యులతో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది.

# ఎస్సీ ఎస్టీ లకు 100% శాతం పనులు కల్పించాలి

**ఉదయగిరి డిసెంబర్ 12 సూర్య న్యూస్** మండల కేంద్రమైన ఉదయగిరిలో జాతీయ ఉపాధి హామీ పథకంలో ఎస్సీ ఎస్టీల కు 100% శాతం పనులు కల్పించాలని డ్వామా పీడి



గంగాభవాని పేర్కొన్నారు. గురువారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. మొదటిగా మండలాల వారీగా జరుగుతున్న పనులపై సమీక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు సిబ్బంది అవినీతికి పాల్పడితే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, జిల్లా లో నిర్దేశించిన లక్ష్యాలు 20 25 మార్చి నాటికి పూర్తి చేస్తామని అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో గ్రామాల్లో వేస్తున్న సిమెంట్ రోడ్లు సంక్రాంతి నాటికి పూర్తి చేస్తామన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 70% శాతం పనులు పూర్తి చేశామన్నారు. మరో 30% శాతం మార్చి నెల ఆఖరికి పూర్తిచేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లాలో 1100 సిమెంట్ రోడ్లు 1300 పశుపాకలను నిర్మాణం జరుగుతున్నాయని 90% శాతం పనులు పూర్తి చేశామని తెలిపారు. తుఫాను కారణంగా కొన్నిచోట్ల పనులు నత్తనడకన సాగాయని అన్నారు. ఈ నెలాఖరిలోపు 100% శాతం పనులు పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో 2 వేల 200 ఎకరాల్లో వందల ఎకరాల పొలాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామని 1800 ఎకరాలు మొక్కలు నాటే కార్యక్రమం పూర్తిచేశామన్నారు. ఐదు సంవత్సరాల అనంతరం, ఆ రైతులు పొలాలపై ఆధారపడి జీవించవచ్చు అన్నారు. రైతులకు అవగాహన కల్పించి వాళ్లకు నచ్చిన మొక్కలు వాళ్ళ పొలాల్లో నాటుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ మేరకు అధికారులకు సిబ్బందికి సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి గాయత్రి దేవి, ఎంపీడీవో అప్పాజీ, ఏపీవోలు, ఈసీలు, టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# హమాలీలకు బోనస్ పంపిణీ-ప్రభుత్వ విప్ కాలవ

### గౌరవ అధ్యక్షులు బండి కిష్టప్ప

**రాయదుర్గం డిసెంబర్ 12 సూర్య న్యూస్** ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చేతుల మీదుగా లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ హమాలీ కార్మికులకు నగదు స్వీట్ బాక్సు పంపిణీ చేశారు. గురువారం రాయదుర్గం పట్టణంలోని లక్ష్మీబజార్ లో హమాలి యూనియన్ భవనం ఆవరణలో నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు, లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ గౌరవాధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప తో కలిసి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, యూనియన్ గౌరవాధ్యక్షులు బండి, సభ్యుల ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆరు మంది హమాలీలకు స్థలం పట్టాలను అందజేశారు. పౌరసరఫరాల శాఖ ముఠా కార్మికులైన హమాలీలకు దసరా బోనస్ మంజూరు చేయగా ఒక్కో హమాలీ సభ్యుడికి రూ. 11వేలతో పాటు స్వీట్ బాక్స్ లను ఎమ్మెల్యే కాలవ, యూనియన్ గౌరవాధ్యక్షులు బండి అందించారు. ఒక్కో సభ్యుడికి పౌరసరఫరాల శాఖ ఎనిమిది వేల వంతెన బోనస్ మంజూరు చేయగా హమాలీలు యూనియన్ ద్వారా పోగు చేసుకున్న పొదుపు నిధిని కలిపి 80 మంది హమాలీ కార్మికులకు అందజేశారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ, అందుకున్న బోనస్ వృధా



చేయకుండా మీ చిన్నారుల అభివృద్ధి కోసం వెచ్చించి వారిని విద్యావంతులను చేసి వారి విజ్ఞానానికి ఉపయోగపడేలా ఈ నగదును వినియోగించుకోవాలని వారు సూచించారు. ప్రభుత్వం మీ ఆర్థిక అభివృద్ధి కోసం మంజూరు చేసిన బోనస్ సొమ్మును మీ సొంత ఖర్చులకు,ఇతర వ్యసనాలకు వెచ్చించి వృధా చేసినట్లు తెలిస్తే మీ కుటుంబ సభ్యులతో చర్చించి మీ హమాలీ సభ్యత్వాన్ని రద్దు చేయడం జరుగుతుందని ఈ విషయం దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగాలని ఆ యూనియన్ గౌరవాధ్యక్షులు బండి కార్మికులను హెచ్చరించారు. అనంతరం హమాలి కార్మికులు ఎమ్మెల్యే కాలవ, ఆ యూనియన్ గౌరవాధ్యక్షులు బండి లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నారాయణ హమాలి యూనియన్ ఉపాధ్యక్షులు నాగరాజు, సభ్యులు బండి గొల్ల నాగరాజు, ఆంజనేయులు, దేవేంద్రప్ప, హనుమంతు, రాముడు తదితర హమాలీలతో పాటు వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులు అజయ్ టైలర్ రఘు, గుండు మేస్త్రి మారెన్న, తెదేపా పట్టణ అధ్యక్షులు పసుపులేటి రాజు,రాయదుర్గం మండలం తెదేపా కన్వీనర్ హనుమంతు, తెదేపా నాయకులు అశోక్, పాలు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### భూ సంబంధ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

# రెవిన్యూ సదస్సుల నిర్వహణ

**శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి**

**ప్రొద్దుటూరు డిసెంబర్ 12 సూర్య న్యూస్** భూ సంబంధ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవిన్యూ సదస్సుల నిర్వహణ జరుగుతోందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి




తెలిపారు. గురువారం మండల పరిధిలోని బొల్లవరం హరిజన వాడాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని ప్రజల నుండి భూసమస్యల వినతి పత్రాలను స్వికరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులలో ప్రజలు ఇచ్చిన అర్జీలకు ప్రభుత్వం పరిష్కార మార్గం చూపుతుందని తెలిపారు. మీ భూమిపై మీహక్కే తప్ప ప్రభుత్వానికి ఎటువంటి హక్కు ఉండదనే నినాదంతో నాటి మూర?పు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసిన ఘనత ఈ కూటమి ప్రభుత్వందేనని వివరించారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు ఇచ్చిన అర్జీలలో పరిష్కరించదగినవి వెంటనే పరిష్కరిస్తామన్నారు. తక్షణమే పరిష్కరించలేనివి పరిశీలించి 45 రోజుల్లో తప్పక పారిష్కరిస్తామని తెలిపారు. గడిచిన అయిదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా భూ సమస్యలు అధికమయ్యాయని అన్నారు.. కొందరు దౌర్జన్యాలతో తమ భూములు ఆక్రమించుకున్నారంటూ బాధితులు తమ ప్రభుత్వానికి వివిధ కార్యక్రమాల ద్వారా వినతి పత్రాలు అందజేశారన్నారు. ఐదు నెలల కాలంలో ప్రజల నుంచి వివిధ సమస్యలపై లక్షా 70 వేలకు పైగా వినతులు రాగా అందులో 80 వేల వరకు భూ సమస్యలపైనే వచ్చాయన్నారు. బాధితుల నుంచి వస్తున్న వినతుల నేపథ్యంలో భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. ఈ సదస్సుల్లో రెవెన్యూ, అటవీ, దేవాదాయ శాఖ అధికారులు రికార్డులతో సహా పాల్గొంటున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం లో నిర్లక్ష్యం చూపొద్దని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుడు యనమల రామసుబ్బారెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా

# అవకాశం ఇవ్వడం స్వాగతిస్తున్నాం

**రాజకీయాలలో జవాబుదారీతనం అవసరం జనసేన నాయకులు గురుబాబు**



**నంద్యాల డిసెంబర్ 12 సూర్య న్యూస్ :** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి గా అవకాశం కలిపించడం స్వాగతిస్తున్నామని నంద్యాల జనసేన పార్టీ నాయకులు మారాచు గురుబాబు తెలిపారు వారు మాట్లడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలు బాగుండాలంటే రాజకీయ జవాబుదారీతనం అవసరం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్.ఆధ్వర్యంలో గ్రామాలు అభివృదిలో ముందు ఉన్నాయని వారు పేర్కొన్నారు.

### విశ్వ కవి యోగి వేమన విగ్రహం ఏర్పాటుకు

# స్థలం కేటాయించండి



**గోరంట్ల డిసెంబర్ 12 సూర్య న్యూస్** గోరంట్ల పట్టణ కేంద్రం లోని రావికుంట వద్ద గల మూడు రోడ్ల కూడలిలో విశ్వ కవి యోగివేమన విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని గురువారం రెడ్డి జేఏసీ ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పంచాయతీ సర్పంచ్ సరోజ మరియు కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జేఏసీ స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్ రెడ్డి,అభిషేక్ రెడ్డి, కాలువ రాజారెడ్డి,వార్డు మెంబర్ రంగారెడ్డి, సుధాకర్ రెడ్డి మరియు రెడ్డి జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

# అల్లు అర్జున్ నట విశ్వరూపానికి, సుకుమార్ వరల్డ్ క్లాస్ టేకింగ్

**ప్రపంచ సినీ ప్రేమికులు ఫీదా**

**పుష్ప-2 ది రూల్' బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామి**

**ఆరు రోజుల్లో రూ.1000 కోట్లు సాధించిన తొలి భారతీయ చిత్రం**

**రాజమహేంద్రవరం డిసెంబర్ 12 సూర్య న్యూస్** ఐకాన్ స్టార్ నట విశ్వరూపం బ్రిలియంట్ అండ్ జీనియస్ డైరెక్టర్ సుకుమార్ అత్యద్భుతమైన టేకింగ్ మెస్మరైజింగ్ కథ కథనాలు వెరసి




'పుష్ప-2 ది రూల్' బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామి, సరికొత్త రికార్డుల మోత.. ఇండియన్ సినీ చరిత్రలో పుష్ప-2 సరికొత్త అధ్యాయం. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్‌ల పుష్ప-2 ది రూల్ చిత్రం ఇండియన్ బాక్సాఫీస్‌పై సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తోంది. ఈ సన్సేషన్ కాంబినేషన్‌లో అత్యున్నత నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ సుకుమార్ రైటింగ్ సంస్థతో కలిసి ఈ ఇండియన్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ సినిమాను నిర్మించింది. విడుదలకు ముందే ప్రీ రిలీజ్ బిజినెస్‌లో ఇండియాలో సరికొత్త రికార్డును నెలకొల్పిన ఈ చిత్రం సినిమా విడుదల రోజు ప్రీమియర్ ఎస్ నుంచే సన్సేషనల్ బ్లాక్ బస్టర్ అందుకుంది. అల్లు అర్జున్ నట విశ్వరూపానికి, సుకుమార్ వరల్డ్ క్లాస్ టేకింగ్.. ప్రపంచ సినీ ప్రేమికులు ఫీదా అయిపోయారు. ముఖ్యంగా ఇండియాలో ఈ చిత్రం సృష్టించిన రికార్డుల పరంపరకు ఆకాశమే హద్దుగా ఉంది. సినిమా తొలి రోజు నుంచే మొదటి రోజు, రెండవ రోజు, మూడవ రోజు.. నాలుగవ రోజు.. ఐదవ రోజు.. ఆరవ రోజు వసూళ్లలో వరుసగా ఇండియా ఆల్‌టైమ్ రికార్డులు సృష్టించిన ఈ చిత్రం తాజాగా ఆరు రోజుల్లో రూ.1002 కోట్లు వసూలు. ఇండియన్ సినిమా చరిత్రలోనే అత్యంత వేగవంతగా రూ. 1000 కోట్లు కలెక్ట్ చేసిన తొలి చిత్రంగా సరికొత్త రికార్డును నెలకొల్పింది. కేవలం ఆరు రోజుల్లోనే రూ.1002 కోట్లు వసూలు చేసిన తొలి భారతీయ చిత్రంగా 'పుష్ప-2' ది రూల్ బాక్సాఫీస్‌పై సరికొత్త అధ్యాయాన్ని క్రియేట్ చేసింది. ప్రతి భాషలో సునామీలా దూసుకపోతున్న పుష్ప-2 ముఖ్యంగా బాలీవుడ్‌లో తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. బాలీవుడ్‌లో హిందీలో ఆరు రోజులకు రూ. 375 కోట్లు కలెక్ట్ చేసి, ఇప్పటి వరకు ఇంత త్వరగా అంటే కేవలం ఆరు రోజుల్లోనే రూ.375 కోట్లు కలెక్ట్ చేసిన తొలి హిందీ చిత్రంగా నిలిచింది. దీంతో పాటు పలు రికార్డులు కూడా పుష్పరాజ్ కైవసం చేసుకున్నారు. ఒక రికార్డు ప్రకటించే లోపే మరొ కొత్త రికార్డును పుష్ప-2 సాధిస్తుండటం యావత్ భారతీయ సినీ పరిశ్రమను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తోంది. రష్మిక మందన్నా నాయికగా నటించిన ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ అద్భుతమైన బాణీలను అందించాడు. కూబా ఫోటోగ్రఫీ సినిమాకు వన్నెతెచ్చింది. ఈ చిత్రం సాధించిన, సాధిస్తున్న వసూళ్లతో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇండియా నెంబర్ వన్ హీరోగా అందరూ కొనియాడుతున్నారు. దర్శకుడు సుకుమార్ కూడా భారతదేశం గర్వించదగ్గ దర్శకుడిగా టాప్ పొజిషన్‌లో ఉన్నాడు.

### అంగన్వాడి కేంద్రం పౌరసరఫరాల గోదాము

# తనిఖీ చేసిన ఫుడ్ కమిషన్ చైర్మన్

**గోరంట్ల డిసెంబర్ 12 సూర్య న్యూస్** అంగన్వాడీ కేంద్రం నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, చిన్నారుల సామర్థ్యం, రికార్డుల నిర్వహణ..ఇలా ప్రతి అంశం నన్ను ఆకట్టుకున్నాయి. మీ పని తీరుకు అద్దం పట్టాయి. టీ.హెచ్.ఆర్(టేక్ హోం రేషన్) రికార్డుల నిర్వహణ, ప్రతి ఒక్క ఐటానికి సంబంధించి లబ్దిదారులతో సంతకాలు తీసుకోవడం చాలా చక్కగా ఉంది. జిల్లా అంతటా ఇదే విధానాన్ని అమలు చేయండి.. అంటూ ఏపీ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ బద్వేలు విజయ ప్రతాప్ రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా రెండ్రోజుల పర్యటనకు వచ్చిన ఆయన.. గురువారం ఉదయం హిందూపురం నుంచి నేరుగా గోరంట్ల మండలం పాలసముద్రం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రానికి రాగానే చిన్నారులు పూలు ఇచ్చి వెల్ కం సర్ అంటూ స్వాగతం చెప్పారు. చిన్నారులందరికీ ఆయన షేక్ హ్యాండ్ ఇచ్చారు. చాకలెట్లు పంచిపెట్టారు. పిల్లల హాజరు రికార్డులు పరిశీలించారు. 18 మంది పిల్లలకు గాను 13 మంది హాజరయ్యారు. మిగిలిన పిల్లలు ఏమయ్యారని అంగన్వాడీ కార్యకర్త శుభద్రను అడిగారు. వాతావరణ మార్పుతో జ్వరాలు వచ్చి రాలేదని ఆమె బదులిచ్చారు. చైర్మన్ కు బాలల గేయాలు, కథల పుస్తకాలు బహూకరణ జిల్లా పర్యటనలో భాగంగా అంగన్వాడీ కేంద్రం తనిఖీకి వచ్చిన ఏపీ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్



బద్వేలు విజయ ప్రతాప్ రెడ్డికి గోరంట్ల ఐసీడీఎస్ సూపర్ వైజర్ రజిత కొండసాని తాను స్వయంగా రచించిన బాలల గేయాలు, కథల పుస్తకాలనుబహూకరించారు. చిన్ని చిన్ని పదాలతో చిన్నారులను సైతం చదివించగలిగిన గేయాలు, కథలు రాయడం బాగుందని అభినందించారు. ఐసీడీఎస్ లో ఉద్యోగం చేస్తూ మంచి మంచి కథలు, గేయాలు రాసే గొప్ప కవి, రచయిత్రీ ఉండడం తనకు ఎంతో గర్వంగా ఉందని ఆయన మనసులో మాట బయటపెట్టారు. రజిత కొండసానిని అభినందిస్తూ.. పని ఒత్తిడిలో పడి సాహిత్యానికి దూరం కావొద్దని, ఏమాత్రం తీరిక దొరికినా పిల్లల కోసం ఇటువంటి కొత్త కొత్త గేయాలు, కథలు రాయండంటూ ప్రోత్సహించారు. అనంతరం మల్లాపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ను పరిశీలించారు,అలాగే గోరంట్ల పట్టణంలోని పౌరసరఫరాల గోదామును తనిఖీ చేశారు.అలాగే స్టాకు నిలువ మరియు బస్తాల తూకాలను పరిశీలించారు.స్టాకీస్టు మనోహర్ తోఎలాంటి అక్రమాలు జరగకుండా ప్రతి నెల డీలర్లకు స్టాక్ ను అందించాలని, తూకాలలో తక్కువ లేకుండా చూడాలన్నారు, హమాలీలతో మాట్లాడుతూ ప్రతినెలా మీకు జీతాలు అందుతున్నాయా లేదా కాంట్రాక్టర్ సక్రమంగా ఇస్తున్నారా లేదా అని చర్చించారు,ప్రతినెల జీతాలు పెండింగ్ లేకుండా తీసుకోవాలన్నారు, అనంతరం ఓడిసి మండలం గౌనిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం కదిరి నియోజకవర్గం లో తనిఖీలు నిర్వహించారు.చైర్మన్ తో పాటు జిల్లా పౌరసరఫరాల అధికారి అశ్వర్థ నారాయణ నాయక్, గోరంట్ల రెవిన్యూ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పంచాయతీల అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులకు,

# అధికారులకు శిక్షణ కార్యక్రమం



**హొళగుంద డిసెంబర్ 12 సూర్య న్యూస్** పంచాయతీలను సమగ్రంగా అభివృద్ధి పరిచయం కోసం ప్రజాప్రతినిధులు అధికారులకు ఎంపీడీవో విజయ లలిత అధ్యక్షతన అన్ని శాఖల అధికా రులు , పంచాయతీ సిబ్బంది సర్పంచులకు గురువారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో పంచాయతీల సుస్థిర అభివృద్ధిపై తీసుకోవలసిన చర్యలు పంచాయతీల అభివృద్ధికై అవలంబించాల్సిన జాగ్రత్తలు పద్ధతుల గురించి అన్ని శాఖల అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది సర్పంచులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


# రెవిన్యూ సదస్సుకు విశేష స్పందన



**హిందూపురం డిసెంబర్ 12 సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గ పరిధిలోని లేపాక్షి రెవిన్యూ సదస్సుకు విశేష స్పందన లభించింది. గురువారం వెలుగు కార్యాలయంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సుకు ప్రజల నుండి 17 అర్జీలు అందాయి. ఇందులో పాస్ పుస్తకాలకు సంబంధించి 5 అర్జీలు, సర్వేకు సంబంధించి 2 అర్జీలు, ఇంటి పట్టాలకు సంబంధించి 8 అర్జీలు రిజిస్టర్ అవకతవకులకు సంబంధించి2 అర్జీలు మొత్తం 17 అర్జీలు వచ్చినట్లు తాసిల్దార్ సౌజన్య లక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కుమార్ రెడ్డి, విఆర్ఓ రమేష్, ఆర్ ఐ ప్రమీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

### 14న గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో

# కాశిరెడ్డి నాయన ఆరాధన



**రుద్రవరం డిసెంబర్ 12 సూర్య న్యూస్** ఈనెల 14వ తేదీన రుద్రవరం నల్లమల అటవీ సమీపంలో వెలసిన గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో కాశిరెడ్డి నాయన ఆరాధన నిర్వహిస్తున్నట్లు దేవస్థానం గౌరవ అధ్యక్షులు గుబ్బ చంద్రశేఖర్, అధ్యక్షులు నల్ల గట్ల వెంకట సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కొల్లం నరసింహులు, కోశాధికారి నలగట్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి నల్లగట్ల సుబ్బ నరసయ్య తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ కాశిరెడ్డి నాయన ఆరాధన కార్యక్రమాన్ని పురస్కరించుకుని గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోగణపతి పూజ, కలశ స్థాపన, అభిషేకం, గణపతి హెూమం, లక్ష్మీ గణపతి హెూమం, మహా సుదర్శన హెూమం, లక్ష్మీనరసింహస్వామి హెూమం, నవగ్రహ హెూమం, దత్త హెూమం, ఆవాహిత హెూమం, కోటి దీపోత్సవం, మహా పూర్ణాహుతి, మంగళహారతి తీర్థ ప్రసాదములు నిర్వహించబడునని వారు తెలిపారు. ఈ ఆరాధన కార్యక్రమానికి వచ్చే భక్తులకు భోజన వసతి కల్పించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. కావున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

### మున్సిపల్ కార్మికులకు ప్రతి నెల 1 తేదీనే

# వేతనాల అందించాలి : సిఐటియు

**రాయదుర్గం డిసెంబర్ 12 సూర్య న్యూస్** మున్సిపల్ కార్మికులకు ప్రతి నెల 1 తేదీనే వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు, గురువారం రాయదుర్గం పట్టణంలోని





మున్సిపల్ కార్యాలయంలో సమస్య లను పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు, ఏఈకు వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున మాట్లాడుతూ, జీవో నెంబర్ 36 ప్రకారం 21,000/- వే తనం అమలు చేయాలని పట్టణ జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని సకాలంలో కార్మికులకు పనిముట్లు ఇవ్వాలని కోరారు, పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్, సెక్షన్ కార్మికులకు యూనిఫారం, కొబ్బరి నూనె, సబ్బులు, చెప్పులు, ఇవ్వాలని అనారోగ్యంతో మరణించిన కార్మికుల కుటుంబాల్లో ఒక్కరికి ఉపాధి కల్పించాలన్నారు, ఈపీఎఫ్, ఈఎస్ఐ, కన్సల్టింగ్ ఏర్పాటు చేయాలన్నారు, పెండింగ్ లో ఉన్న సమస్యల మున్సిపల్ కమిషనర్ స్పందించి సమస్యలు అన్నింటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తిప్పేరుద్ర, పారిశుద్ధ్య వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రాము మరియు కార్మికులు నరసింహులు, గోపాల, ఓబన్న, జావిద్, రెగ్యులర్ పారిశుద్ధ్య కార్మికుల నాయకులు నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై శిక్షణ

**శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో**

**రుద్రవరం డిసెంబర్ 12 సూర్య న్యూస్** మండలంలోని ఆయా గ్రామాల అభివృద్ధి ప్రణాళికలపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో



భాగ్యలక్ష్మి తెలిపారు. గురువారం ఆమె మాట్లా డుతూ మండల కేం ద్రంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో ఏర్పాటుచేసిన శిక్షణా తరగతులకు ఆ యా గ్రామాలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు,సచివాలయ సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు అభివృద్ధి చేసిన పనులను, చేసేందుకు తలపెట్టిన పనుల నివేదికలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ కు విశేషా స్పందన

**సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తా..రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

**పాడేరు డిసెంబర్ 12 సూర్య న్యూస్** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రం రాష్ట్ర జీసీసీ చైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ప్రజా దర్బార్ నిర్వహించారు. విశేషా స్పందన వచ్చింది.గ్రామాలలోనెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు అందజేశారు . పెదబయలు మండలం గోమంగి పంచాయతీ కుమ్మరివీధి గ్రామంలో సీసీ రోడ్డు, గోమంగి గ్రామంలో మెయిన్ రోడ్డుకు అనుకుని 1కిలోమీటర్ బీటి రోడ్డు, గోమంగి హాస్పిటల్ పై నుండి కరుగొండ వరకు మూడు కిలోమీటర్లు బీటి రోడ్డు మంజూరు చేయాలనీ, అలాగే డుంబ్రిగుడ మండలం కించుమండ పంచాయతీ కుసుమవలస, చింతపల్లి మండలం తమ్మెంగుల పంచాయతీ కె. ఎస్ దుర్గం గ్రామంలో విద్యార్థులు చదువుకుంటున్నారని స్కూల్ భవనం లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని స్కూల్ భవనం మంజూరు చేయాలనీ, హుకుంపేట మండలం మత్స్యపురం పంచాయతీ పెద బూరుగు గ్రామంలో డ్రైనేజీ కాలువ మంజూరు చేయాలనీ అదే విధంగా హుకుంపేట మండలం సంతరి పంచాయతీ కూడబీరు గ్రామంలో రామాలయం



ఆలయం మంజూరు చేయాలనీ, అలాగే అనంతగిరి మండలం పెదకోట పంచాయతీ పెదకోట గ్రామంలో జంప్రంగి దేముడు పట్టాలో పేరు నమోదు చేయాలనీ వినతి పత్రాలు అందజేశారు అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. తనకు వచ్చిన సమస్యల వినతులను సంబందిత అధికారులకు పంపించి సమస్యలను పరిష్కరించాడనికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు, మాజీ జీసీసీ చైర్మన్ ప్రసాద్, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు,రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు హుకుంపేట మండల అధ్యక్షులు కొర్ర తులసిరావు, శోభకోట సర్పంచ్ పలాసీ శశి భూషణం నాయుడు, అండీభ సర్పంచ్ తమర్ల సత్యనారాయణ, హుకుంపేట ఎంపీటీసీ కొమ్మ రమ,అడ్డుమాండ ఎంపీటీసీ శెట్టి మహేష్, గూడ సర్పంచ్ కంబిడి జ్ఞాన ప్రకాష్ మాజీ సర్పంచులు జంప్రంగి దేముడు, పెల్లమల రామలింగం,కొర్ర వాసుదేవరావు,మాజీ కో ఆపరేటివ్ డైరెక్టర్ టమికె నూకరాజు,అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నెగెల సుందర్ క్లస్టర్ ఇంచార్జి రూడి త్రినాధ్, అరకు పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి, కిముడు మహేశ్వరీ, హుకుంపేట బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గంజాయి గంగరాజు,టీడీపీ నాయకులు మేఘరాజు,వెంకట్ మురళి సాగర్,రవీంద్ర, రాజు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డీలర్ల కక్కుర్తి

**గోనె సంచులను వదలని వైనం...సూపర్ సంచులలో నిల్వ ఉంచిన బియ్యం**

**రుద్రవరం డిసెంబర్ 12 సూర్య న్యూస్** ప్రభుత్వాలు కోట్లాది రూపాయలను వెచ్చించి ప్రభుత్వ పాఠశాలలలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని ఏర్పాటు



చేయాలన్న లక్ష్యంతో బియ్యాన్ని ప్రభుత్వ రేషన్ దుకాణాలకు పంపిణీ చేసి అక్కడి నుండి పాఠశాలలకు మధ్యాహ్న భోజనానికై ప్రభుత్వ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు. అదునుగా భావించిన కొందరు డీలర్లు ఇవి చాలవు అన్నట్లు కక్కుర్తి పడుతూ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికై అందించే బియ్యపు సంచులను వంట చేసేవారు తిరిగి మాకే ఖాళీ బియ్యపు సంచులను ఇవ్వాలని అంటూ సంచులను తీసుకెళ్తున్నారంటూ కొందరు వంట వండేవారు పేర్కొంటున్నారు. ఇదేమిటని కొందరు వంట వండేవారు డీలర్లను ప్రశ్నించడంతో మేము ఉచితంగా రవాణా ఖర్చులను పెట్టుకుంటూ ఎంతో ప్రయాసాలు పడి మీకు బియ్యాన్ని పంపిణీ చేస్తున్నాము. కనీసము మాకు ఉచిత సంచులను అమ్ముకుంటే కనీసం రవాణా ఖర్చులు అయినా మాకు వస్తాయని డీలర్లు అంటున్నారని వంటవారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ఒకటో రెండో తక్కువ ఇస్తే అందుకు బదులుగా రేషన్ దుకాణాలలో మిగిలి కింద పడిన బియ్యాన్ని మందు సంచులలో పోసి పాఠశాలలకు అందిస్తున్నారని పలువురు అంటున్నారు.

**ఫిర్యాదులు చేస్తే చర్యలు తీసుకుంటాము.. డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖరయ్య.**

పాఠశాలలకు రేషన్ దుకాణాల నుంచి అందించే ప్రభుత్వ సంచులను తిరిగి డీలర్లే తీసుకుంటున్నారన్న దానిపై ఎవరు ఎలాంటి వంటవారు ఫిర్యాదులు చేయలేదన్నారు. దీనిపై పాఠశాలలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసే వంట వారు ఫిర్యాదు చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

# ర్యాలీ గ్రామంలో గ్యాస్ సిలిండర్ దొంగ

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**అనుమానస్పదంగా తెలుపు స్కూటీపై వ్యక్తి కనబడితే పోలీసులకు సమాచారం ఇవ్వండి**



**ఆత్రేయపురం డిశంబర్ 12సూర్య న్యూస్** మండలం ర్యాలీ గ్రామంలో బుధవారం రజక పేటలో వంట గ్యాస్ సిలిండర్ బండలు దర్జాగా దొంగలించుకు పోయాడు. మూడు నాలుగు రోజులలో సుమారు 8 గ్యాస్ సిలిండర్లను పట్టుకుపోయాడు. మధ్యాహ్నం 12, 1.గంటల ప్రాంతంలో ఎవరు లేని సమయంలో బయట ఉన్నవి వంటగది లోనుండి గ్యాస్ బండను బయటకు లాగి, తెలుపు స్కూటీ తీసుకువచ్చి, దర్జాగా దొంగలించుకు పోతున్నాడు. ఈ దొంగతనం గత నాలుగు రోజుల నుండి జరుగుతున్నట్లు గ్యాస్ బండలు పోగొట్టుకున్న బాధ్యులు చెప్తున్నారు. దొంగ గ్యాస్ బండ దొంగలించుకో పోతున్న వీడియో రావులపాలెం బలరామిరెడ్డి హాస్పటల్ సమీపంలో సీసీ కెమెరాలు లో బయటపడింది. ర్యాలీ గ్రామానికి చెందిన గ్యాస్ సిలిండర్ సప్లై చేసే వ్యక్తిని, దొంగతనం చేసిన వ్యక్తి గ్యాస్ సిలిండర్ ఉందంటూ అడగగా,అతను మళ్లీ తిరిగి వస్తానని చెప్పి వెళ్లి తిరిగి రాగా, దొంగ కనబడకుండా పోయాడని గ్యాస్ సిలిండర్ వేసే వ్యక్తి వివరించాడు. గ్రామంలో ఎనిమిది గ్యాస్ సిలిండర్లు పోయినట్లు వివరించారు. సుమారు ఈ విషయాన్ని గ్యాస్ సిలిండర్ పోగొట్టుకున్న వ్యక్తి స్థానిక ఆత్రేయపురం పోలీస్ వారికి తెలియపరిచినట్లు తెలుస్తుంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనుమానస్పదంగా తెలుపు స్కూటీ మీద ఎవరైనా తిరిగితే వారిని ఆపి పోలీసులకు సమాచారం ఇవ్వాలని బాధ్యులు కోరారు.

## ప్రజల భూ సమస్యల పరిష్కారానికే
# రెవెన్యూ సదస్సులు

**రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**కాతేరు గ్రామంలో రెవెన్యూ సదస్సులో పాల్గొన్న**

**రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చియ్య చౌదరి**

**రాజమహేంద్రవరం రూరల్ డిసెంబర్ 12 సూర్య న్యూస్** ప్రజల భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ




సద్వినియోగం చేసుకోవాలని శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రజలకు సూచించారు. గురువారం కాతేరు గ్రామంలో పంచాయతీ వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయిలో భూముల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో అనేక ప్రభుత్వ స్థలాలను మరియు ప్రైవేటు స్థలాలను కబ్జా చేశారని వాటన్నిటిని ఈ రెవెన్యూ సదస్సులు ద్వారా గుర్తించి అర్హులకు న్యాయం చేస్తామని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు ఇచ్చిన అర్జీలలో పరిష్కరించదగినవి వెంటనే పరిష్కరిస్తామన్నారు. తక్షణమే పరిష్కరించలేనివి పరిశీలించి 45 రోజుల్లో తప్పక పారిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ వేదవల్లి, మండల తెదేపా అధ్యక్షులు మత్సేటి ప్రసాద్, గంగిన హనుమంతరావు, నున్న కృష్ణ, ప్రత్యేక అధికారి జ్యోతి, ఎమ్మార్వో కుమార్ బాబు, బిక్కిన సాంబశివరావు, గంగిన తిరుమల రావు, గంగిన నాని, గంగిన జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల క్లస్టర్ ఇన్చార్జి
# కొట్టే శివ కుమార్ జన్మదిన వేడుకలు

**చిన్నగొట్టిగల్లు డిసెంబర్ 12సూర్యన్యూస్** తెలుగుదేశం పార్టీ చిన్నగొట్టిగల్లు మండల క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం





కొట్టే శివకుమార్ తన స్వగృహంలో కూటమి శ్రేణులు అభిమానులు మధ్య పుట్టినరోజు వేడుకలను కోలాహలంగా నిర్వహించారు. కేకును కట్ చేసి ఒకరికొకరు పంచిపెట్టారు. క్లస్టర్ ఇన్చార్జిగా కొట్టే శివకుమార్ తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు అందించారని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని పలువురు తమ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ కార్యదర్శి కొట్టే సుజాత మాజీ ఎంపీటీసీ చోటా బావ జాన్ రాజగోపాల్ నాయుడు చిట్టిబాబు నాయుడు జై చంద్ర నాయుడు కే వెంకటరత్నం, రామచంద్ర మల్లికార్జున రెడ్డి కుమార్ వెంకీ కిషోర్ ప్రకాష్ నాగభూషణ అల్తాఫ్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పండుగలా సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోపి పోటీలు నిర్వహిస్తాం

**లొల్ల లాకుల వద్ద కేరళ స్థాయిలో పడవల పోటీలు**

**సంక్రాంతి కంటే ముందే పండుగ వాతావరణం నెలకోల్పుతాం : ఎమ్మెల్యే సత్యానందరావు**

**ఆత్రేయపురం డిశంబర్ 12 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతీ కార్యక్రమాన్ని పండుగలా నిర్వహిస్తున్నామని ఆ స్ఫూర్తితో ఆత్రేయపురం మండలం లొల్ల లాకుల వద్ద సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోపీ పోటీలు రాష్ట్ర పండుగలా చేపడతామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానిం చారు. లొల్ల లాకుల వద్ద పలు ప్రభుత్వ శాఖలతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి అంటే గోదావరి జిల్లాలకు ప్రత్యేక స్థానం ఉంటుందని గుర్తుచేశారు. కానీ సంక్రాంతి కంటే ముందే లొల్ల లాకుల వద్ద పండుగ వాతావరణం నెలకొనేలా గోదావరి ట్రోపీ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. అందరి సహకారంతో ఈ వేడుకలు నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. రంగవల్లుల పోటీలు, ఈత పోటీలు, పడవల పోటీలు, గాలి పతంగుల పోటీలు మొదలగునవి జరుగుతాయని, కేరళ స్థాయిలో పడవ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో పోటీలు నిర్వహిస్తామని బయటి ప్రాంతాల నుండి వచ్చే వారికి, స్థానికులకు పూర్తి





స్థాయిలో పండుగ వాతావరణం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని భవిష్యత్తులో లొల్ల లాకులను మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని సత్యానందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మన టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ), వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కరుటూరి నరసింహారావు, ముళ్ళపూడి భాస్కరరావు, తోటకూర సుబ్బరాజు, మండల ఎంపీడీవో వెంకటరామన్ , తహసిల్దార్ టి ఆర్ రాజేశ్వరరావు, రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్, ఆర్ ఐ ఎం భాను, ఇరిగేషన్ అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పతనమైన టమాటా ధర..దెబ్బకి ఠా...

**రోడ్డెక్కి ఆందోళన చేస్తున్న టమాటా రైతులు...కేజీ ఎంతో తెల్సా..?**

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 12 సూర్య న్యూస్:-** మొన్నటివరకు పై చూపులు చూసిన టమాటా ధర ఒక్కసారిగా దారుణంగా పతనమైంది. ఏకంగా కిలో టమాటా ఒక్క



రూపాయికి పడిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఎక్కడో.. ఏంటో.. ఇప్పుడు తెలుసుకుందాం.. నిన్న మొన్నటి వరకూ టమాటా ఓ మోత మోగించింది. కొనాలంటేనే భయపడేలా చేసింది. సెంచరీ కొట్టి టమాటా సామాన్యులకు సవాల్ విసిరింది. ఆ తర్వాత.. చాలారోజుల వరకూ అరవై రూపాయలు.. కొద్దిరోజుల నుంచి నలభై రూపాయలు పలుకుతోంది. అయితే.. మారుతున్న మార్కెట్ పరిస్థితులతో టమాటా రేటు చిన్నగా దిగొచ్చింది. కొంతకాలంగా హెచ్చుతగ్గులతో నడుస్తున్న టమాటా ధర.. ఇప్పుడు ఒక్కసారిగా పతనమయింది. ఎంతలా అంటే.. ఊహించని రేంజ్‌లో పడిపోయింది. కిలో వంద రూపాయల వరకూ పలికిన టమాటా.. ఇప్పుడు ఒక్కరూపాయికి చేరుకోవడం టమాటా రైతులకు షాకిస్తోంది. కర్నూలు జిల్లా పత్తికొండ మార్కెట్లో టమాటా ధర కుప్పకూలి ఒక్క రూపాయికి పడిపోయింది. కిలో టమాటా రూపాయి పలకడంతోపాటు రైతులు కన్నీళ్లు పెట్టుకున్నారు. తెచ్చిన పంటను కొనడానికి కూడా ఎవరూ ముందుకు రాకపోవడంతో తెచ్చిన టమాటాలను రోడ్డు పక్కన పారబోసి రోడ్డుపై ఆందోళన చేపట్టారు. అయితే.. పలు ప్రాంతాల నుంచి భారీగా టమాటా దిగుబడి వస్తుండటమే రేటు పడిపోవడానికి కారణమంటున్నారు స్థానిక రైతులు. సరుకు ఎక్కువ ఉండడంతో మార్కెట్‌లో టమాటా కొనేవారు లేకుండా పోయారని చెప్తున్నారు. ప్రధానంగా.. సెప్టెంబర్ నుంచి నవంబర్ వరకూ పంట దిగుబడి తక్కువగా ఉండడంతో టమాటా ధర ఎక్కువగా ఉంటుందంటున్నారు వ్యాపారులు.. అదే సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి కూడా దిగుమతులు తక్కువగా వస్తుంటాయని తెలిపారు. కానీ.. డిసెంబర్ నుంచి టమాటా పంట చేతికి వస్తుండడంతో.. అన్ని మార్కెట్‌లలో రాశులు పోసి రైతులు విక్రయించేందుకు సిద్ధమవుతుండడంతో టమాటా ధర తక్కువగా ఉంటుందని గుర్తు చేస్తున్నారు. మొత్తంగా.. పతనమవుతున్న టమాటా ధర.. రైతులకు కన్నీళ్ళు మిగుల్చుతోంది.

# వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరగబోవు ధర్నా

**రైతుల ధర్నా జయప్రదం చేయండి : అడబాల చినబాబు**



**రాజమహేంద్రవరం డిసెంబర్ 12 సూర్య న్యూస్** రైతుల ధర్నా జయప్రదం చేయండి అడబాల చినబాబు డిసెంబర్ 13వ తేదీన రైతుల సమస్యలపై వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరగబోవు ధర్నాను తూర్పు గోదావరి జిల్లాలో అన్ని గ్రామమల నుండి రైతులు పాల్గొని విజయవంతం చెయ్యాలని తూర్పు గోదావరి జిల్లా రైతు విభాగం అధ్యక్షులు అడబాల చినబాబు కోరారు . గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. తుఫాను , వరదలు వల్ల రైతుల పంట మొత్తం నాశనం అయిపోతే కనీసం పట్టించుకొనే నాదుడే లేదని ఆయన విమర్శించారు . రైతు భరోసా కింద ఇరవై వేలు ఇస్తానని ప్రగల్బాలు పలికిన కూటమి ప్రభుత్వం దాని ఊసు కూడా ఎత్తట్లేదని ఆయన అన్నారు . ఇవేకాకుండా రైతులు ఎదురుకొంటున్న అనేక సమస్యలపై ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టరేట్ ఆఫీస్ నందు వినతి పత్రం ఇస్తారని ఆయన తెలిపారు . కావున వివిధ గ్రామాల నుండి వైసీపీ నాయకులూ ,కార్యకర్తలు , రైతులు పాల్గొని విజయవంతం చెయ్యాలని ఆయన కోరారు.

## పురుగుల మందు సేవించిన వ్యక్తిని గోకవరం
# ఆసుపత్రికి తరలింపు

**అక్కడ వైద్యుల నిర్లక్ష్యం వల్లే రాజు మృతి**

**ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టిన బాధితులు**

**తూర్పుగోదావరి డిసెంబర్ 12 సూర్య న్యూస్** గోకవరం గ్రామానికి చెందిన కాళ్ల మల్లిరాజు (30) అనే వ్యక్తి గురువారం తెల్లవారుజామున తన ఇంటివద్ద పురుగుల మందుసేవించగా కుటుంబ సభ్యులు గోకవరం ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యుల నిర్లక్ష్యం వల్ల మల్లి రాజు మృతి చెందడాన్ని మృతుడి కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టారు. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి గోకవరం లో డ్రైవర్స్ కాలనీకి చెందిన కాళ్ల మల్లి రాజు అనే వ్యక్తి కుటుంబా కలహాల కారణంగా పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. బాధితున్ని తక్షణమే కుటుంబ సభ్యులు గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలోకి చేర్చగా అక్కడ వైద్యులు నిర్లక్ష్యం వహించడం వల్ల బాధితుడి ని ప్రైవేట్ వాహనంలో రాజమహేంద్రవరం లోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకు వెళ్ళగా అతనీ పరిస్థితి విషమించి మృతి చెందాడు. దీంతో






ఆగ్రహించిన కుటుంబ సభ్యులు మల్లిరాజు మృతదేహాన్ని గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు తీసుకువచ్చి ఆస్పత్రి ఎదుట మృతదేహాన్ని పెట్టి తమకు న్యాయం చేయాలని కోరుతూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మృతిని బంధువులు గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో మల్లి రాజుకు సక్రమంగా వైద్య సాయం అందకపోవడం వల్లే మృతి చెందాడని కావున మల్లి రాజు మృతికి కారుకులైన గోకవరం వైద్యులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు ఆందోళన చేపట్టారు. దీంతో గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జన సమూహం ర పెరగడంతోదంతో హదారిపై ట్రాఫిక్స్తంబింబించిపోయి రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. పరిస్థితి ఉదృతంగా కావడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. పరిస్థితిని చక్కదిద్దడానికి ఆసుపత్రికి వచ్చిన రాజమహేంద్రవరం డి సీహెచ్ఎస్ పద్మశ్రీ రాణి తో పోలీసులు చర్చలు జరిపారు .ఈ సందర్భంగా డి సి హెచ్ ఎస్ పద్మశ్రీ రాణి మృతిని చావుకి కారణమైన పరిస్థితులు సీసీ ఫుటేజ్ ద్వారా తెలుసుకుని మృతుడి చావుకు కారణమైన వైద్యుల పైన మరియు సిబ్బంది పైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇవ్వడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు.

# పిల్లలను ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**హలహర్వి డిసెంబర్ 12 సూర్య న్యూస్:** పిల్లలను ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య అధికారి మన్సూర్ వల్లి అన్నారు. గురువారం హలహర్వి మండలం గూళ్యం గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి మన్సూర్ వల్లి మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు 4డి స్క్రీనింగ్ చేసి పిల్లలకు చిన్న,చిన్న ఆరోగ్య సమస్యలకు చికిత్స పరిక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అబ్రహం,ఎం ఏల్ హెచ్ పి నాగలక్ష్మి, వన్నూరమ్మ, ఎఎన్ఎం లక్ష్మీదేవి,అంగన్వాడి టీచర్, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.






# నటుడు మోహన్ బాబు పై క్రిమినల్ కేసులను నమోదు చేయాలి : ఏపీయూ డబ్ల్యూజే

**పత్తికొండ లో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యం లో ఆందోళన...ఆర్డీవో కు వినతి పత్రం అందజేత**

**పతికొండ డిసెంబర్ 12 సూర్య న్యూస్** విధి నిర్వహణలో భాగంగా వార్త కవరేజ్ కు వెళ్లిన జర్నలిస్టుల పై దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబు పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏపీయూడబ్ల్యూజే పత్తికొండ నియోజకవర్గం అధ్యక్షులు ఎం.సాల్ రంగడు,గౌరవ అధ్యక్షుడు ఏం,రంగన్న, గౌరవ సలహాదారుడు ఎం,నాగరాజు డిమాండ్ చేశారు. హైదారాబాద్ లోని మోహన్ బాబు ఇంటి వద్ద కవరేజ్ కు వెళ్లిన టీవీ 9 రిపోర్టర్ పై మోహన్ బాబు దాడి చేసిన ఘటన ను ఖండిస్తూ. పత్తికొండలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రింట్ అండ్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి ఆర్డీవో భరత్ నాయక్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..జల్ పల్లి లోని మోహన్ బాబు ఇంటి వద్ద గొడవ జరుగుతుందని సమాచారం రావడంతో మీడియా ప్రతినిధులు వెళ్ళడం జరిగిందన్నారు. అక్కడ జరుగుతున్న గొడవను కవర్ చేస్తున్న టీవీ9 రిపోర్టర్ మైక్ లాక్కొని కొట్టడం వల్ల రిపోర్టర్ తీవ్రంగా గాయపడ్డారని అన్నారు. నటుడిగా, సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న మోహన్ బాబు కుటుంబంలో జరుగుతున్న గొడవలకు సహనం కోల్పోయి రిపోర్టర్ల మీద దాడి చేయడం దారుణమన్నారు.




కుటుంబ సమస్యను సరిదిద్దుకోలేక జర్నలిస్టుల పై ప్రతాపం చూపించడం ఏంటని ప్రశ్నించారు. వార్తలను కవర్ చేస్తే జర్నలిస్టుల పై దాడులు చేయడం ఫ్యాషన్ అయిపోయిందని మండిపడ్డారు. జర్నలిస్టుల పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే భవిష్యత్ లో జర్నలిస్టుల పై దాడి చేయాలంటే భయపడే విధంగా చట్టాలు చేయాలని, అప్పుడే జర్నలిస్టుల పై దాడులు అపుతారున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు.తీసుకురావాలని కోరారు. అలాగే మోహన్



బాబు పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని..లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మండల గౌరవ అద్యక్షులు రాజగోపాల్,మండల అధ్యక్షులు మధు గౌడ్, రాజు నారాయణ గుప్తా, మధుబాబు, వెంకటేష్, లక్ష్మీ నారాయణ, వీరభద్రి,నూర్ భాషా,నూర్,కౌలుట్ల గోపాలకృష్ణ, జాఫర్, మోదిన్, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

## సూర్య వెలుగు ఎఫెక్ట్

## సూర్య వెలుగు కథనాల పై స్పందించిన

# జాయింట్ కలెక్టర్...!

**కథనాలపై అధికారులకు వివరణ ఇలా......!**

**తూనికలు..కొలతలు శాఖ అధికారులపై వార్తలు రాస్తే మీడియా పై ఆరోపణలు...?**

**నంద్యాల డిసెంబర్ 12 సూర్య న్యూస్** అధికారులు స్థానికంగా ఉండకుండా ఉన్నారు అని రాయడం తప్పా,తుకాల మోసంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని రాయడం



విధులకు డుమ్మా..!
కొన్ని నెలలుగా మూతపడ్డ జిల్లా లీగల్ మెట్రాలజీ శాఖ...!

తప్పా,దుకాణాల్లో తనిఖీలు చేస్తూ అందిన కాడికి తీసుకొని వెళ్ళిపోతున్నారు అని రాయడం తప్పా,?ఆ శాఖకు చెందిన అన్ని వ్యాపార సంస్థల నుంచి ప్రతి అంగడి నుంచి ప్రతి ఏటా అన్ని యునియన్స్ తరుపున పెద్ద మొత్తంలో మామూలు తీసుకుంటున్నారని రాయడం తప్పా,కొన్ని ఎలక్ట్రిక్ ( సే ట్లు) దుకానాలే ఎందుకు తకిని చేస్తారు,అన్ని ఎందుకు చేయరు అని రాయడం తప్పా,100 మంది మీడియా కు యాడ్స్ ఇవ్వలేదనే వార్తలు రాస్తున్నారని అధికారులు మీడియా పై ఆరోపణలు చేస్తున్నారు,ఆ శాఖ పరిధిలో అన్యాయాలు జరగడం లేదా.ప్రతి ఏడాది మామూలు తీసుకోవడం లేదా,ఆ శాఖలో అధికారులు రోజు ఆఫీస్ కు కరెక్ట్ టైంకు వస్తున్నారా,డ్యూటీలో భాగంగా ప్రతి నెల ఎక్కడెక్కడ తనిఖీలు చేసారో చెప్పగలరా,ఎన్ని కేసులు నమోదు చేశారు,కేసులు ఎవరిపై నమోదు చేసారో చెప్పగలరా..?అసలు కార్యాలయం ఎక్కడుందో ప్రజలకు తెలియదు.అక్కడ ఎంత మంది పనిచేస్తున్నారు,అధికారులు ఎవరూ,వారి పేర్లు,వారి సెల్ ఫోన్ నెంబర్లను ప్రజలకుతెలియజేయండి,హోల్ సెల్ నుంచి రిటైల్ వ్యాపార సంస్థల్లో అని తూకాలు కరెక్ట్ గానే ఉన్నాయా. ప్రభుత్వ నిభందనలు మేరకు సీల్ వేస్తున్నారా,వేసిన వాటికి చెక్ చేస్తున్నారా,ఆ శాఖలో మచ్చుకకు కొన్ని మాత్రమే,ఉన్నతాధికారులు ఎవరైనా ఈ రోజు కార్యాలయం తానికి చేయండి అధికారులు ఉంటే అదృష్టం,ఇంత వరకు అధికారులు తనిఖీలు చేసిన విషయాలు ఉన్నత అధికారులు పరసిలించి మీడియా కు చెప్పగలరా. ఆ శాఖకు ప్రతి ఏటా హెూల్సేల్,రిటైల్,వివిధ అసోసియేషన్ లు భారీగా ఇస్తున్న మాములు ఆధారాలతో సహా సూర్య వెలుగులో..... త్వరలో...!

## విలేకరుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలి

**ఏపియుడబ్ల్యూజే డిమాండ్**

**మంత్రాలయం 12 డిసెంబర్ సూర్య న్యూస్** : ఇటీవల కుటుంబ కలహాలలతో దాడి చేసుకుంటున్న మంచు మోహన్ బాబు దాడులను హైదరాబాద్ లో కవరేజ కోసం వెళ్లిన




టివి 9 విలేకరి రంజిత్ పై మిగతా విలేకరుల పై లోగో తో దాడి చేయడం సిగ్గుచేటని ఏపియుడ బ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు చాంద్ బాషా, తాలుకా అధ్యక్షులు వగరూరు జయరాజ్, ప్రదాత కార్యదర్శి కె హుశేని, కోశాధికారి షాబువలి లు ఖండించారు. గురువారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం లో రాఘవేంద్ర సర్కిల్ లో ఏపియుడబ్ల్యూజే జిల్లా కమిటీ పిలుపు మేరకు ధర్నా, చేపట్టారు. ర్యాలీ గా అంబేద్కర్ సర్కిల్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ధర్నా చేపట్టి డిప్యూటీ తహసీల్దార్ జికె గురురాజరావు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలేకరుల పై రోజు రోజుకు పెరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని విలేకరుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. సినీ పరిశ్రమలో పై ఎత్తులు ఎదుగుదలకు దోహదపడిన మీడియా పైనే మోహన్ బాబు దాడి చేయడం తగదని అన్నారు. మోహన్ బాబు వెంటనే అరెస్టు చేసి గాయపడిన రంజిత్ కు మెరుగైన వైద్యం అందించి బాదిత విలేకరుల ను ఆదుకొని బహిరంగ గా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏపియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యూజే మండల గౌరవాధ్యక్షులు రానోజీ రావు, అధ్యక్షులు భీమరాయ, కార్యదర్శి వెంకట్, కోశాధికారి రఫీ, రామస్వామి, వెంకటేష్, కంతం నరసింహులు, నాగరాజు, వీరేష్, చిదనంద, మున్న తదితరులు పాల్గొన్నారు.

**అనాథ పిల్లలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ ఇస్తానని చెప్పడం**

## అభినందనలు తెలియజేసిన జై భీమ్ ఎమ్మార్పీఎస్

**మంత్రాలయం 12 డిసెంబర్ సూర్య న్యూస్** కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం వి.తిమ్మాపురం గ్రామంలోన సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ సందర్భంగా జై భీమ్




ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ... 20 సంవత్సరాలు జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం నుండి ఆంధ్రప్రదేశ్



రాష్ట్రంలో తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలకు పెన్షన్ ఇవ్వాలని పోస్టు కార్డు ఉద్యమం, కలెక్టర్, ఆర్డీవో ఎమ్మార్వో లకు వినతి పత్రాలు ఇచ్చి,ఎనలేని పోరాటాలు చేసి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అహర్నిశలుగా కష్టపడుతూ జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం 17వ డిమాండ్ ను గమనించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు నేడు కలెక్టర్ల సదస్సు, క్యాబినెట్ సదస్సులో తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలను గుర్తించి పెన్షన్ ఇవ్వాలని చెప్పడం ప్రత్యేక కృతజ్ఞతలు. జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘ డిమాండును సాధించినందుకు అంతులేని ఆనందం పడుతూ త్వరలో రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞత కార్యక్రమాన్ని భారీ ఎత్తున ఏర్పాటు చేస్తామని మాట్లాడడం జరిగింది.

# రాజమండ్రి నుండి ఢిల్లీ కి విమాన సర్వీస్ ప్రారంభం

**కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ప్రారంభోత్సవ**

**ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల**








**రాజమహేంద్రవరం రూరల్ డిసెంబర్ 12సూర్య న్యూస్:** మధురపూడి విమానాశ్రయం నుంచి మొదటి సారిగా దేశ రాజధాని ఢిల్లీకి ఎయిర్ బస్ సేవలు గురువారం నుంచి ప్రాంభమయ్యాయి.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి , కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జగ్గంపేట నియోజకవర్గం శాసన సభ్యులు జ్యోతుల నెహ్రు ,



రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, జనసేన పార్టీ యువ నాయకులు తోట పవన్ కుమార్, తూర్పు గోదావరి జిల్లాకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.ఈ సర్వీస్ ఉదయం 6:30 గం లకు ఢిల్లీ నుంచి బయలుదేరి ఉదయం 8:45 గంటలకు మధురపూడి విమానాశ్రయానికి చేరుకుంటుందని విమానాశ్రయం డైరెక్టర్ ఎస్.జ్ఞానేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వద్దిపర్రు గ్రామంలోగ్రామ సదస్సు కార్యక్రమం

**ఆత్రేయపురం డిశంబర్ 12సూర్య న్యూస్** ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా ప్రత్యేక చర్యలు చేపడతామని చేపడతామని మండల తహసిల్దార్ టి రాజేశ్వరరావు పేర్కొన్నారు.




కోనసీమ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం వద్దిపర్రు గ్రామంలో రెవెన్యూ సదస్సు అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ టి రాజేశ్వరరావు, రెవెన్యూ సదస్సుల ప్రత్యేక అధికారి రామారావు,ఏడి కొత్తపేట ఎస్ ప్రభాకర్ రావు,డి ఐ ఓ స్ సబ్ రిజిస్టర్, ఎం రత్న కుమారి,డి.నరేంద్ర కుమార్ మండల దేవా దాయ శాఖ అధికారీ వారు ఆధ్వర్యంలోగ్రామ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. సమస్యలపై ఉద్దేశించి తహసిల్దార్ రాజేశ్వరరావు మాట్లాడారు.భూపారమైన సమస్యలుఇతర సమస్యలపై 14 అర్జీలు నమోదు కాగా సదరు అర్జీలను నిర్ణీత గడువు లోపు పరిష్కరించుటకు తగు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు అన్యాయం జరగనివ్వం

**రాయదుర్గం డిసెంబర్ 12 సూర్య న్యూస్** గుమ్మగట్ట మండలం కలుగోడు గ్రామంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో 34లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సిసి



రోడ్ల ప్రారంభానికి కలుగోడు గ్రామానికి ముఖ్యఅతిథిగా రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పాల్గొన్నారు. మండల క్లస్టర్ ఇంచార్జ్ కాలువ సన్నన్న అద్వర్యంలో పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతంపలికారు. గ్రామంలో వెలసిన అంజినీయస్వామీ వారిని దర్శించుకుని నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ప్రారంభించారు. అక్కడనుండి అదే గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొని గత ప్రభుత్వంలో రైతుల భూములకు సంబంధించి ఏ సమస్య ఉన్న రైతులకు ఇబ్బందులు లేకుండా పరిష్కరిస్తామని తెలియజేశారు. గత వైసిపి పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని వేల ఎకరాలు భూ కబ్జాలు జరిగాయని, అవినీతి అక్రమాలను వెలికి తీసి ప్రజలకు రైతులకు న్యాయం చేస్తామని ఆయన తెలియజేశారు క్లస్టర్ ఇంచార్జ్ కాలువ సన్నన్న కన్వీనర్, గిరిమల్లప్ప మండలంలోని జరిగిన అభివృద్ధి పనులు గురించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో గుమ్మగట్ట మండల తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ రామకృష్ణ , ఆర్ ఆర్ డి, జయారాములు మండల ఇంజినీరింగ్ అధికారి రామ శేఖర్,ఇంజినీర్ మైలరప్ప, 75వీరపురం సర్పంచ్ నాగరాజు, తాజా మాజీ సర్పంచ్లు ఎంపీటీసీ లు ఇతర అధికారులు టీడీపీ మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**రైల్వే గేట్ల స్థానంలో ఆర్ఓబి, ఆర్ యుబి లు**

# ఏర్పాటు చేస్తాం

**ప్రతి ప్రాంతాన్ని అనుసంధానం చేయడమే లక్ష్యం**

**కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వెల్లడి**

**నెల్లూరు డిసెంబర్ 12 సూర్య న్యూస్** కావలి నియోజకవర్గం లోని దగదర్తి మండలం నుండి కావలి రూరల్ మండలం వరకు విస్తరించి ఉన్న రైల్వే లైన్ పై రైల్వే గేట్ల స్థానంలో రైలు



ఓవర్ బ్రిడ్జ్ (ఆర్వోబి), రైల్ అండర్ బ్రిడ్జి (ఆర్ యుబి) లను ఏర్పాటు చేస్తామని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. బుధవారం కావలి పట్టణంలోని చౌదరి పాలెం రైల్వే గేట్, పమిడి స్కూల్ సమీపంలోని రైల్వే గేట్, కచ్చేరిమిట్ట ఫైర్ స్టేషన్ రోడ్డు మీదుగా నూతనంగా ఏర్పాటు చేయబోయే రైల్ ఓవర్ బ్రిడ్జి, పెద్దపవని రోడ్డులోని రైల్వే గేట్, బోగోలు మండలంలోని బోగోలు రైల్వే గేట్, కుమ్మరగుంట రైల్వే గేట్లను దక్షిణ మధ్య రైల్వే సీనియర్ డివిజనల్ ఇంజనీర్ కేడిఎస్ కృష్ణ, రైల్వే సిబ్బంది తో కలిసి జోరు వర్షంలో ఎమ్మెల్యే పరిశీలించారు. స్థానిక ప్రజలు వారి సమస్యలను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏళ్ల తరబడి నిర్మాణానికి నోచుకోక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్న కావలి పట్టణంలోని పెద్దపవని రోడ్డులో రైల్వే అండర్ పాస్ నిర్మాణానికి త్వరితగతిన చర్యలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. అలాగే కచ్చేరిమిట్ట ఫైర్ స్టేషన్ రోడ్డులో రైల్ ఓవర్ బ్రిడ్జి నెలకొల్పడానికి, చౌదరిపాలెం వద్ద అండర్ పాస్, పమిడి స్కూల్ వద్ద అండర్ పాస్, కుమ్మరగుంట వద్ద అండర్ పాస్, బోగోలు వద్ద ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయడానికి, అధికారులు పరిశీలనకు రావడం జరిగిందని తెలిపారు. ప్రమాదాలను, ట్రాఫిక్ ఇబ్బందులను తొలగిస్తూ పట్టణంలోని ప్రతి ప్రాంతాన్ని అనుసంధానం చేయడానికి రైల్వే గేట్ల వద్ద ఆర్ఓబి, ఆర్ యూబి లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ప్రాంతాన్ని మరొక ప్రాంతంతో అనుసంధానం చేయడం, ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాలు నివారించడమే లక్ష్యమని అన్నారు. కావలి పెద్ద పవని ఫ్లై ఓవర్ నిర్మాణానికి రూ.62 కోట్లు అవసరమని, అదే అండర్ పాస్ నిర్మాణం అతి తక్కువ ఖర్చుతో పూర్తవుతుందని, ప్రజల ఇబ్బందులు తొలుగుతాయని తెలిపారు. అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించి త్వరలో అన్ని అనుమతులు వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. ఈరోజు పరిశీలన జరిపిన అధికారులు త్వరలో డిపిఆర్ తయారుచేసి అనుమతులకు పంపిస్తామని చెప్పడం సంతోషకరమన్నారు. కొద్దిరోజుల క్రితమే రైల్వే డిఆర్ఎం ని కలిసి మన ప్రాంత సమస్యలు వివరించానని తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే అధికారుల పనితీరు చాలా వేగవంతంగా ఉందన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో అన్ని రైల్వే గేట్లు వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు, అండర్ బ్రిడ్జి లు నిర్మాణం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, కావలి తహసీల్దార్ శ్రావణ్ కుమార్, బోగోలు తహసీల్దార్ మలిశెట్టి సురేష్, టీడీపీ నాయకులు గుత్తికొండ కిషోర్, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, కండ్లగుంట మధుబాబు నాయుడు, బొట్లగుంట శ్రీహరి నాయుడు, తిరివీధి ప్రసాద్, రోడ్లు భవనాల శాఖ అధికారులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఛత్తీస్గఢ్లో భారీ ఎన్ కౌంటర్

**12 మంది మావోలు హతం**

**చర్ల డిసెంబర్12 సూర్య న్యూస్ :** ఛత్తీస్గఢ్ మరోసారి బాంబుల మోత, తుపాకుల చప్పుళ్లు, నక్సలైట్ల హాహాకారాలతో అడవి అంతా మారుమోగింది. దీంతో మళ్లీ పచ్చని అడవి రక్తసిక్తమైంది. భద్రతా దళాలకు – మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో భారీగా మావోయిస్టులు మరణించినట్లుగా తెలిసింది. నారాయణపూర్ జిల్లాలో గురువారం తెల్లవారు జామున భద్రతా సిబ్బంది, మావోల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. దక్షిణ అబుజ్ మఢ్ లోని ఒక అడవిలో తెల్లవారు జామున 3గంటలకు భద్రతా సిబ్బంది యాంటీ నక్సలైట్ ఆపరేషన్లో ఉన్నప్పుడు ఈ కాల్పులు ప్రారంభమయ్యాయి. ఈ ఘటనలో 12మంది మావోయిస్టులు హతమైనట్లు నారాయణపూర్ ఎస్పీ ప్రభాత్ కుమార్ ధృవీకరించారు. ప్రస్తుతం ఇంకా ఎదురుకాల్పులు జరుగుతున్నట్లుగా తెలుస్తోంది. నారాయణపూర్, దంతేవాడ, జగ్దల్పూర్, కొండగావ్ జిల్లాల సంయుక్త కార్యాచరణ కొనసాగుతోంది. ఈ ఎన్ కౌంటర్లో భద్రతా బలగాలకు భారీ విజయం దక్కిందని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.




ఉదయం నుంచి డీఆర్జీ, ఎస్టీఎఫ్ సీఆర్పీఎఫ్ దళాలు కాల్పుల్లో పాల్గొన్నారు. వాస్తవానికి, అబుజ్ మఢ్ లోని దక్షిణ ప్రాంతంలోని నారాయణపూర్, దంతేవాడ, జగ్దల్పూర్, కొండగావ్ జిల్లాలు సంయుక్త ఆపరేషన్ ను నిర్వహిస్తున్నాయి. ఈ సమయంలో ఆ ప్రాంతంలో 40 నుంచి 50 మంది పెద్ద క్యాడర్ నక్సలైట్లు ఉన్నట్లు సమాచారం. తదనంతరం దంతెవాడ, నారాయణపూర్, కొండగావ్ బస్తర్ జిల్లాలకు చెందిన సైనికులు ముట్టడిం చారు. ఇంద్రావతి ఏరియా కమిటీకి చెందిన నక్సలైట్ల ఉనికి గురించి సైనికులకు సమాచారం అందింది. దంతెవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ ధృవీకరించారు. ఈ క్రమంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య పలుచోట్ల ఎదురుకాల్పులు జరిగాయి. ఎన్ కౌంటర్ అనంతరం ఆ ప్రాంతంలో జరిపిన సోదాల్లో 12మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. పెద్ద సంఖ్యలో ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. పరిసర ప్రాంతాల్లో ఇంకా సోదాలు కొనసాగుతున్నాయని తెలిసింది.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## వాడపల్లి వెంకన్న ఆలయ హుండి ఆదాయం

# 1,38,49,477,కోట్లు

**ఆత్రేయపురం డిశంబర్ 12సూర్య న్యూస్** కోనసీమ తిరుమల తిరుపతి ఏడువారాల వెంకన్న వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం హుండి లను గురువారం లెక్కించారు.





37 రోజులకు ఆలయ ప్రధాన హుండీల నుండి 92,12,775 రూ. భక్తులు కానుకుల రూపంలో చెల్లించుకున్నారు.అలాగే 42 లక్షల 47 వేల958 రూపాయలు, బంగారం 31గ్రాములు,వెండి 900 గ్రాములు విదేశీ కరెన్సీ నోట్లు వచ్చాయని, మొత్తం వెంకటేశ్వర స్వామి ఆదాయం 1,38,49,477, కోట్లు ఆదాయం వచ్చిందనిఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు తెలిపారు. అలాగే పక్కనే ఉన్న విశ్వేశ్వర స్వామి ఆలయ హుండి నుండి,3,84,744 రూపాయలు ఆదాయం వచ్చింది అన్నారు. పర్యవేక్షణ దారులుగా దేవదయ అధికారి అసిస్టెంట్ కమిషనర్ వి సత్యనారాయణ, తనిఖీదారులుగా అమలాపురం టి ప్రసాద్, పోలీసులు, అర్చక స్వాములు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## మీడియా ప్రతినిధులపై దాడి చేసిన మోహన్ బాబును

# అరెస్టు చేయాలి

### APUWJ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

**ఎమ్మిగనూరు డిసెంబర్ 12 సూర్య న్యూస్** మీడియా ప్రతినిధుల పై దాడి చేసిన సినీ నటుడు,మాజీ రాజ్యసభ సభ్యుడు మంచు మోహన్ బాబు ను అరెస్టు చేయాలని ఆంధ్ర





ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (APUWJ) తాలూకా అధ్యక్షులు బీ శ్రీనివాస నాయుడు, పట్టణ అధ్యక్షుడు జిబీ పరమేష్ డిమాండ్ చేశారు.గురువారం APUWJ రాష్ట్ర ,జిల్లా కమిటీ ఆదేశాలు మేరకు ఎమ్మిగనూరు తాలూకా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.అనంతరం వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెలబ్రెటీ కుటుంబంలో సమస్యలు ఉన్నాయని వాటిని కవర్ చేయడానికి రావాలని మంచు మనోజ్ ఆహ్వానం మేరకు మీడియా ప్రతినిధుల మోహన్ బాబు ఇంటి పరిసరాలకు వెళ్లారు. దీంతో ఆగ్రహంతో టివి లోగో తో విలేకరి పై దాడి చేసి గాయపరిచాడు.మోహన్ బాబు నిర్వహాకం వల్ల టివి 9 విలేకరి రంజిత్ మొహం లో 3 ఎముకలు విరిగాయి.దీంతో రంజిత్ కు సర్జరీ జరిగింది. సమాజంలో జరిగే సంఘటనలను ప్రజలకు తెలిపేందుకు మీడియా ప్రతినిధుల ఆరాటపడతారు.అలాంటి వారి పై బహిరంగంగా దాడి చేయడం సిగ్గు చేటు. ఇటువంటి సంఘటనలు జరగకుండా తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో APUWJ జిల్లా సహాయ కార్యదర్శి నూర్ అహ్మద్, తాలూకా వర్కింగ్ ప్రెసిడెంట్ వీ రామకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం ఈరన్న తో పాటు టివి 9 విలేకరి యు రామకృష్ణ, APUWJ నాయకులు బాబు రాజు, రవి కుమార్, మహేష్ రెడ్డి,రాజు, ఎల్లయ్య ఆచారి,నాగభూషణం, రహిమాన్, గాజుల వెంకటేష్, హరి, రంగన్న,ప్రసాద్,సునీల్ కుమార్ పాల్గొన్నారు.

# రైతు పోరు బాట జయప్రదం చేద్దాం

### నేమకల్ గ్రామ సర్పంచ్ ప్రేమ్ కుమార్

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 12 సూర్య న్యూస్** రైతు సంక్షేమమే ధ్యేయంగా 13 న వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు



రైతు పోరు బాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నేమకల్ గ్రామ సర్పంచ్ ప్రేమ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి పిలుపుమేరకు నేడు జరిగే రైతు పోరుబాట తో కూటమి ప్రభుత్వ చేతకాని పాలనకు వ్యతిరేకంగా రైతులతో కలిసి ఉద్యమిస్తున్నామన్నారు. గత తమ ప్రభుత్వం లో రైతులకు రైతు భరోసా, సబ్సిడీ విత్తనాలు, ఆర్బికే కేంద్రాలను ఏర్పాటుచేసి రైతులకు అండగా ఉన్నామన్నారు. 2024 ఎన్నికల్లో అసత్య ప్రచారాలు చేసిన గెలుపొందిన తెలుగుదేశం పార్టీ నేతలు రైతుల బాగోగులను అసలు పట్టించుకోవడంలేదని అందుకోసమే వైసీపీ ఆధ్వర్యంలో రైతు పోరుబాట కార్యక్రమాన్ని చేపట్టామని, ఈ కార్యక్రమం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు కొనసాగిస్తామన్నారు. కనుక రైతులతో పాటుగా వైఎస్సార్సీపి నాయకులు,కార్యకర్తలు అందరూ కలిసి రైతు పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## చింతగుంట పంచాయతీ

# పచార్ల చెరువు ఒడ్డు కు గండి

**పరిశీలించి మరమ్మత్తులు చేపట్టిన తహసీల్దార్ పరమేశ్వరస్వామి ఎస్ ఐ డి వై స్వామి**

**చిన్నగొట్టిగల్ డిసెంబర్ 12 సూర్య న్యూస్** యర్రావారిపాలెం మండలం చింతగుంటపంచాయతీ చిన్నబైలు పచ్చారువాండ్లపల్లి దగ్గర పచ్చార్ల చెరువు ఒడ్డు



కురస్తున్న వర్షాలకు గండిపడింది. సమాచారం అందుకున్న యర్రావారి పాలెం తహసీల్దార్ పరమేశ్వరస్వామి, యర్రావారిపాలెం ఎస్ ఐ డి వై స్వామి చెరువుదగ్గరకు చేరుకొని స్థానిక అధికారుల తో కలిసి మరమ్మత్తు లు చేస్తున్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్షాలు .తగ్గుముఖం పట్టేవరకు అత్యవసరం ఉంటే తప్పా బయట రావద్దని మండలప్రజలు కు తెలియజేశారు. అంతేకాకుండా ఎస్ ఐ డి వై స్వామి మాట్లాడుతూ వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి ఎట్టిపరిస్థిలోనూ వాగులు దాటేప్రయత్నం చేయవద్దని మండలప్రజలుకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో టిడిపి మండలపార్టి అధ్యక్షులు దేశిరెడ్డి రగునాథ, ప్రధానకార్యదర్శి మహేష్ నాయడు, నాగభూషణం స్థానికనాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పంటలు బీమా చేయించుకుంటే సర్వీస్ ఛార్జ్ పేరుట.. మోత

### కొన్ని సిహెచ్ఈ సెంటర్లలో దేనికి ఎంత సర్వీస్ ఛార్జ్ అనే ప్రదర్శన పట్టిక కూడా లేదు

### అమాయకులైతే ఒక రేటు.. అవగాహన వారైతే ఒక రేటు

**ఆలూరు డిసెంబర్ 12 సూర్య న్యూస్**

మండల పరిధిలోని పలు గ్రామలలో రైతులు పంటలు బీమా చేసుకోవడానికి గ్రామాలలో ఉన్న మీసేవ, సిహెచ్ ఈ సెంటర్ కు వెళ్లి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకానికి రైతులు ప్రీమియం చెల్లి%శీ%చి పంట బీమా చేసుకోవాలని వెళితే దాన్ని అలుసుగా చేసుకున్న కొన్ని గ్రామాలలోని మీసేవ, సి హెచ్ ఈ సెంటర్ నిర్వాహకులు బీమా డబ్బులు చెల్లించడానికి వచ్చిన రైతుల నుంచి సర్వీస్ ఛార్జ్ పేరిట భారీగా ఒక్కొక్క రైతు దగ్గర 150,200,300 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని గ్రామ రైతులు వాపోతున్నారు ఏ పంటకు ఎంత చెల్లించాలి అని సచివాలయం, ఆర్.బి.కె సెంటర్లలో కనీసం ప్రదర్శన పట్టిక కూడా వ్యవసాయ అధికారులు ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక సి హెచ్ ఈ సెంటర్ నిర్వాహకుడిని వివరణ కోరగా అవును అధికంగా 150, 200 రూపాయల వరకు మేము తీసుకుంటున్నాము నేనే తక్కువగా తీసుకుంటున్నాను మరికొన్నిచోట్ల 300, 400 రూపాయలు తీసుకుంటున్నారని కుండ బద్దలు కొట్టినట్లు తెలియజేయడం జరిగింది ఈ విషయంపై వ్యవసాయ అధికారులు విచారించి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# బడుగు బలహీన వర్గాలకు బ్యాంక్ సేవలు

### కెనరా బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ సహకారంతో బ్యాంక్ సేవలు చేరువ చేస్తున్న యువనేత మారినేని రామకృష్ణ

**వరికుంటపాడు డిసెంబర్ 12 సూర్య న్యూస్** మండలం లోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో నివసిస్తున్న గిరిజన యానాదులకు బ్యాంక్ సేవలు అందిస్తున్న తెలుగుదేశం





పార్టీ యువనేత మారినేని రామకృష్ణ. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు వివిధ పనులు చేసుకుంటూ కష్టపడుతున్నటువంటి వారు బ్యాంక్ సేవ లేకపోవడంతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా పని చేపించుకుంటున్నటువంటి కొంతమంది ప్రస్తుత ఆధునిక రోజుల్లో ఫోన్ పే గూగుల్ పే వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నటువంటి పరిస్థితుల్లో వారికి అందాలు వచ్చినటువంటి నగదు ను డిజిటల్ పేమెంట్ ద్వారా అందలేకపోవటంతో స్థానికంగా ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ ఎస్ టి సెల్ ప్రధాన కార్యదర్శి అల్లూరి మాల్యాద్రి స్థానిక దేశం పార్టీ యువనేత మారినేని రామకృష్ణ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే యువ నేత మారినేని రామకృష్ణ మండలంలోని కెనరా బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ దృష్టికి తీసుకు తీసుకువెళ్లారు. వెంటనే స్థానిక మేనేజర్ స్పందిస్తూ గ్రామంలో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గ ప్రజలకు నూతన బ్యాంక్ అకౌంట్లో ,ఏటీఎం కార్డులు ఏర్పాటు చేశారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ బ్యాంక్ సేవలు వలన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా తమకు వచ్చేటువంటి నగదు ఫోన్ పే గూగుల్ పే వంటి సాంకేతిక సేవలు వినియోగించుకోవచ్చని తెలిపారు. అంతేకాకుండా క్రమం తప్పకుండా బ్యాంకు లావాదేవీ లు వినియోగించడం ద్వారా ప్రభుత్వం ద్వారా రాయితీ రుణాలు, వ్యవసాయ రుణాలు, బంగారు రుణాలు వంటి ఎన్నో ప్రయోజనాలు ప్రతి ఒక్క ఖాతాదారుడు వినియోగించుకోవచ్చని తెలియజేశారు. అనంతరం యువ నేత మాజీ మండల తెలుగు యువత ప్రచార కార్యదర్శి మారినేని రామకృష్ణ మాట్లాడుతూ ఆధునిక యుగంలో ప్రతి ఒక్క పౌరుడికి ప్రభుత్వం నుంచి అందేటటువంటి సంక్షేమ కార్యక్రమాలు నగదు డిజిటల్ పేమెంట్ ద్వారా బ్యాంక్ ఖాతాకు జమ చేయడం జరుగుతుంది. అందువలన ప్రతి ఒక్కరు బ్యాంక్ ఖాతా తప్పనిసరిగా ఉండవలసిన అవసరం ఉంది. అందులో భాగంగానే స్థానిక ఎస్టీ సెల్ నాయకులు మాల్యాద్రి తమ దృష్టికి తేవడంతో వెంటనే స్థానిక మేనేజర్ చంద్రశేఖర్ సహాయ సహకారాలతో గిరిజన యానాదులకు నూతన బ్యాంక్ అకౌంట్లో మంజూరు చేయడం జరిగింది. అంతేకాకుండా భవిష్యత్తులో వారికి బ్యాంక్ సేవలు మరింతగా దగ్గరికి చేస్తూ ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి ఒక్క అవకాశాన్ని బడుగు బలహీన వర్గాలకు అందే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. అలాగే నూతన బ్యాంక్ అకౌంట్లో పొందినటువంటి లబ్ధిదారులు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన వంటి పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మల్లంపాటి కొండలరావు, మల్లంపాటి కొండపనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎస్సై బాలకృష్ణ

**ఎడ్లపాడు డిసెంబర్ 12 సూర్య న్యూస్** మండల పరిధిలోని నేషనల్ హైవే సర్వీస్ రోడ్లో కావూరు నుండి మైదావోలు కి పెళ్లి వెళుతున్న కోటేశ్వరరావు (కార్పెంటర్)సన్నాఫ్



మరియదాసు వయసు సుమారు 29 సంవత్సరాలు బైక్ సర్వీస్ రోడ్లు వెళ్తూ ప్రమాదవశాత్తు బండి సైడ్ కి వెళ్ళినది బైకుపై ఇద్దరు పిల్లలు భార్య ఉన్నారు. ఈ ప్రమాదంలో భార్య ఇద్దరు పిల్లలకు చిన్న చిన్న గాయాలైనాయి. కోటేశ్వర రావు కి ఎడమ మోచేయి పైభాగం వరకు తెగిపోయింది.ఈ విషయం తెలుసుకున్న ఎడ్లపాడు ఎస్సై బాలకృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని 108 వాహనాన్ని పిలిపించి వారిని దగ్గరుండి హాస్పిటల్ పంపించారు.

## డిసెంబరు 13వ తేదీన విజయవాడలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా స్వర్ణాంధ్ర

# 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ

**స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ**

**కార్యక్రమంలో పాల్గొనేందుకు తరలివెళ్లిన వివిధ వర్గాల ప్రజలు**

**జెండా ఊపి బస్సులను సాగనంపిన జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**

**కర్నూలు డిసెంబరు 12 సూర్య న్యూస్** విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో డిసెంబరు 13వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించనున్న







నేపథ్యంలో జిల్లా నుండి యూని వర్సిటీ ప్రొఫెసర్లు, పారిశ్రామిక వేత్తలు, స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు తదితరులు బస్సుల్లో విజయ వాడకు తరలివెళ్లారు.ఈ నేపథ్యం లో ఏర్పాటు చేసిన బస్సులను గురువారం కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ జెండా ఊపి సాగనంపారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 13వ గౌరవ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ను ఆవిష్కరించనున్నారన్నారు. అక్కడ నిర్వహించనున్న కార్యక్రమానికి జిల్లా నుండి 5 ఆర్టీసీ బస్సుల్లో, 4 టెంపొ వాహనాల్లో వివిధ శాఖల సిబ్బంది, వివిధ యూనివర్సిటీల ప్రొఫెసర్లు, పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయ సంఘాల మహిళలు, వెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారికి తగిన పాసులు కూడా కేటాయించడం జరిగిందన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు అందరు ప్రజాప్రతినిధులకు కూడా ఆహ్వాన పత్రికలు కూడా అందజేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమం నిమిత్తం అక్కడికి వెళ్లే వారి కోసం అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు అర్బన్ తహశీల్దార్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆశ్రమంలో గురవారెడ్డి

# జన్మదిన వేడుకలు

**దుత్తలూరు డిసెంబర్ 12 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ మాజీ మండల కన్వీనర్ ఉండేల గురవారెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని నందిపాడు యూజిఆర్ యూత్



ఆధ్వర్యంలో ఉదయగిరిలోని చిల్డ్రన్స్ హెూమ్ లో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం చిన్నారులతో కలిసి యూజీఆర్ యూత్ సభ్యులు భారీ కేకును కట్ చేసి చిన్నారులకు పంచిపెట్టి భోజనం ఏర్పాటు చేసి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ గురవారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూజీఆర్ యూత్ సభ్యులు దొంతిరెడ్డి సుబ్బారెడ్డి, నల్లబోతుల శేఖర్ ఎస్ కె మస్తాన్ మాట్లాడుతూ, ఆశ్రమంలోని 60 మంది చిన్నారులకు దుస్తులు పంపిణీ చేశారు. అదే ఆశ్రమంలో ఉంటూ ఇంజనీరింగ్ చదువుకుంటున్న నందిని అనే అమ్మాయికి కాలేజీ ఫీజు కోసం 21,500 రూపాయలను అందజేసి ఆశ్రమంలో ఉండే చిన్నారులకు 10 రైస్ బ్యాగులను అందజేసి యుజి ఆర్ సభ్యులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. మా నాయకుడు ఉండేల గురవారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టిన యూజి ఆర్ యూత్ సభ్యులకు ఆశ్రమ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిపాడు యూజీఆర్ యూత్ అభిమానులు పాల్గొన్నారు.

# మండలంలో సాగునీటి సమస్యలపై దశల వారి ఆందోళన...సిపిఎం

**దేవనకొండ డిసెంబర్ 12 సూర్య న్యూస్** మండలంలో పెండింగ్ లో ఉన్న సాగునీటి సమస్యలపై రాబోయే రోజుల్లో దశల వారి ఉద్యమాల సిపిఎం చేపట్టబోతుందని మండలంలోని సాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో లేవని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బి వీరశేఖర్ పేర్కొన్నారు.గురువారం నాడు స్థానిక సిఐటియు కార్యాలయం లో పార్టీ మండల కమిటీ సభ్యులు అశోక్ ,యూసుఫ్ తో కలిసి వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఈ సందర్భంగా వీరశేఖర్ మాట్లాడుతూ మండలంలో హంద్రీనీవా పెండింగ్ పనుల నేపథ్యంలో పూర్తిస్థాయిలో రైతాంగానికి సాగునీరు అందడం లేదని పంట కాలువల నిర్మాణం నాయకులకు ప్రజలు మభ్యపెట్టే వాగ్దానంగా మారుతుందని పంట కాలువల నిర్మాణం పూర్తి చేసి రైతాంగానికి పూర్తిస్థాయిలో సాగునీరు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా హంద్రీనీవా ప్రధాన కాలువ పనులు కరివేముల నుండి తెర్నేకల్ వరకు మరియు కప్పట్రాళ్ల గ్రామ రెవిన్యూ లోను పెండింగ్ పనులు ఉన్నాయని వాటిని వెంటనే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు మండలంలోని పైతట్టు గ్రామాలకు గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసి కోటకొండ మచపురం వరకు



సాగునీరు ఇవ్వాలని పది వేల ఎకరాలకు పైగా సాగునీరు అదే విధంగా ఆ ప్రాంతంలో 12 చెరువులకు నీళ్లు ఇచ్చే అవకాశాన్ని ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని పేర్కొన్నారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల తరఫున మాట్లాడడం అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యల పట్ల సాచివేత ధోరణి ప్రదర్శించడం అన్యాయమని వెంటనే గుండ్లకొండ దగ్గర స్లూయిస్ ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని కి నిధుల కేటాయించి పనులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు మండల ప్రతి ఎకరాకు సాగునీరు వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వాల దగ్గర చిత్తశుద్ధి లేకపోవడం వలన ఆ ప్రయత్నం అందరిని ద్రాక్షగా మిగులుతుందని పేర్కొన్నారు కోటకొండ నుంచి బేతపల్లి రోడ్డు, పుల్లాపురం తేర్నేకల్లు, కప్పట్రాళ్ల బండగట్టు రోడ్డు అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో లింకు రోడ్లు అధ్వానంగా ఉన్నాయని వాటిని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు మండలంలో తెర్నేకల్ లో కాలేజీ ఏర్పాటు దేవనకొండ మండల కేంద్రంలో హాస్టల్స్ నిర్మాణం చేపట్టాలని, కోటకొండ లో పిహెచ్సి ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు భవిష్యత్తులో సాగునీరు తాగునీరు ఉపాధి విద్యా వైద్యం మౌలిక సదుపాయాలు పై సిపిఎం పార్టీ ప్రజల సహకారంతో పోరాటం నిర్వహిస్తుందని,వారు పేర్కొన్నారు.

**నూతన కమిటీ :** బుధవారం నాడు జరిగిన రెండవ మండల మహాసభలు పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేవీ నారాయణ ఆధ్వర్యంలో మహాసభలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ...మండల కార్యదర్శిగా వీరశేఖర్ కమిటీ సభ్యులుగా అశోక్ ,సూరి, యూసుఫ్ భాష, మహబూబ్ భాష లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సూర్య
శుక్రవారం 13 డిసెంబర్, 2024

## రాజకీయాలకు అతీతంగా సాగునీటి సంఘాల

# ఎన్నికలు జరగాలి

**గ్రామాల్లో ఐక్యంగా చర్చించుకుని ఏకగ్రీవం అయ్యేలా చూడండి**

**సాగునీటి వనరుల బలోపేతం చేసే వారినే ఎన్నుకోవాలి**

**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**

**రాప్తాడు :** రాప్తాడు నియోజకవర్గంలో ఈనెల 14నుంచి జరగనున్న సాగునీటి సంఘాల ఎన్నికలు రాజకీయాలకు అతీతంగా జరగాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు.



అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో పార్టీ నాయకులతో సమావేశమై ఎన్నికలకు సంబంధించి ఒక ప్రకటన విడుదల చేశారు. ం ా ఎ ా ్ ు డ ే ం నియోజకవర్గంలో 32చెరువుల పరిధిలో సాగునీటి సంఘాల ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ఇందులో అన్నిచోట్లా ఏకగ్రీవం అయ్యేలా చూసుకోవాలన్నారు. ఈ ఎన్నికలు గ్రామాల్లో రాజకీయ కక్షలను పెంచకూడదన్నారు. గ్రామస్థులంతా ఐక్యంగా చర్చించుకుని ఏకగ్రీవం చేసుకోవాలన్నారు. బలం లేకున్నా అనవసరంగా పోటీ చేసి.. గ్రామాల్లో అలజడులు సృష్టించవద్దన్నారు. ఆయుకట్టు రైతులు కూడా ఈ విషయంలో ఆలోచించుకోవాలన్నారు. ముఖ్యంగా సాగునీటి వనరుల కోసం ఎవరైతే కృషి చేస్తారో వారినే ఎన్నుకోవాలన్నారు. ఎక్కడా రాజకీయాలకు తావు లేకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే సునీత అన్నారు...

## ప్రతి రోజూ పురుగుల అన్నం పెడుతున్నారని రోడ్డు ఎక్కిన

# ఏ. ఐ. ఎస్. పి.విద్యార్థి నాయకులు

**అన్నం బాగాలేదు అని అడిగిన విద్యార్థులపై ఎవరికైనా చెప్పుకో అంటున్న సిబ్బంది**

**మెనూ ప్రకారం,సమయానికి అన్నం పెట్టకుండా ఇష్టం వచ్చినప్పుడు పెడుతున్నారు**

**అంటున్న విధ్యార్థులు**

**కదిరి :** కదిరి పట్టణం లోని డిగ్రీ కళాశాల ప్రక్కన ఉన్న గిరిజన గురుకుల పాఠశాల నందు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించలేదని, భోజనం నందు పురుగులు



ఉన్న సంభందిత అధికారులు నిర్లక్ష్యం గా మాట్లాడుతూ ఉన్నారని ఏ. ఐ. ఎస్. పి. విద్యార్థి సంఘం నాయకులు డిగ్రీ కళాశాల వద్ద రోడ్డు నందు బైఠాయించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వారు డిమాండ్ చేశారు .ఈ సంధ ర్భంగా ఏ. ఐ.




ఎస్. పి. నాయకుడు నరసింహ మాట్లా డుతూ శ్రీ సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలో డిగ్రీ కళాశాల పక్కన ఉన్న గిరిజన గురుకుల పాఠశాల నందు విద్యార్థులకి పురుగులున్న భోజనం పెడుతున్నారని ఈ రోజు కూడా సరైన భోజనం పెట్టలేదని విధ్యార్థులు బాధలతో రొడ్డుపైకి విధ్యార్థులు అరుస్తూ ఎస్. టీ. ఎస్. ఎన్. డిగ్రీ కళాశాల వద్ద రోడ్డు పై బైఠాయించారు.ఆ సమయంలో విద్యార్థులు ఏ. ఐ. ఎస్. పి. నాయకులు నరసింహ తెలియచేయగా వారు విద్యార్థుల దర్నకు మద్దతుగా నిలిచి వారి సమస్యను సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది.అదేవిధంగా వారు మాట్లాడుతూ విధ్యార్థులకు మెనూ ప్రకారం అన్నం పెట్టారు.అలాగే సరైన సమయాల్లో వారికి భోజనం అందించకుండా 7 పెట్టాల్సినది 11 కు పెడుతున్నారు అని వాపోతున్నారన్నారు.ఎందుకు అలా పెడుతున్నారని అడిగే మీ అమ్మని నాన్నను చెయ్యమని అని విద్యార్థులతో సిబ్బంది అంటున్నారు.విధ్యార్థులు అంటే బాధ్యత లేని వారి పై చర్యలు తీసుకోవాలి అని ఈ సంధర్భంగా మేము డిమాండ్ చేస్తున్నాం అన్నారు. అలాగే విధ్యార్థులు గిరిజన గురుకుల పాఠశాల నుండి బయటకి వెళ్లి రోడ్డు పైన తిరుగుతున్న పిల్లలను చూసుకోలేని పరిస్థితిలో ప్రిన్సిపాల్ ఉన్నాడు.పిల్లలను బయట రోడ్డు ఎక్కిన వారికి ఏమైనా జరిగితే ఎవరిది బాధ్యత అని మేము ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాము.ఇప్పటికైనా ప్రిన్సిపాల్ పై మరియు అక్కడ విద్యార్థులకు సరైన భోజనం అందించని వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ పవర్ (ఏ. ఐ. ఎస్. పి ) సంఘంగా డిమాండ్ చేస్తున్నాం.లేని పక్షంలో భవిష్యత్ లో ఏ. ఐ.ఎస్. పి. సంఘం తరుపున పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ. ఎస్. పి. నాయకులు అవినాష్, ప్రదీప్, పృధ్వీ,రాకేష్,కిరణ్,సాయి కుమార్ మరియు కదిరి గిరిజన గురుకుల పాఠశాల విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేలపై కూర్చొని విద్యార్థుల సమస్యలు విన్న శాసన సభ్యులు

# శ్రీ అమిలినేని సురేంద్ర బాబు

**కళ్యాణదుర్గం :** కళ్యాణదుర్గం దొడగట్ట రోడ్డులో బాలికల వసతి గృహన్ని పరిశీలించారు.ప్రహరీ గోడ గెట్ సమస్య ఉందని తెలిపిన విద్యార్థులు తక్షణమే స్పందించి రేపే గెట్ మరమత్తులు చేయాలనీ ఆదేశం.. మరి కొన్ని సమస్యలు త్వరలో పరిస్కారం



చేస్తామని విద్యార్థినిలకు హామీ ఇచ్చారు.నేలపై ఇలా ఏ ఎమ్మెల్యే కూడా ఇలా మాతో పాటి కూర్చొని సమస్యలు ఇలా అడగలేదని విద్యార్థులు హర్షం వ్యక్తం చేసారు. గదులు వసతి గృహం పరిసరాలను ఎమ్మెల్యే గారి పరిశీలించారు.

# జిల్లాలో గురువారం 29 గ్రామాలలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ

**6వ తేదీ నుండి 12 వ తేదీ వరకు మొత్తం 3094 అర్జీలు స్వీకరణ**

**కర్నూలు డిసెంబర్ 12 సూర్య న్యూస్** జిల్లాలో గురువారం 29 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. గురువారం ఆదోని రెవెన్యూ డివిజన్ లోని గోనెగండ్ల మండలం గోనెగండ్ల గ్రామం 21, నందవరం మండలం హాలహర్వి గ్రామం 49, ఎమ్మిగనూరు మండలం కడివెళ్ల గ్రామం 33, కోసిగి మండలం నెలకొసిగి గ్రామం 18, గౌడగళ్ళు గ్రామం 13, మంత్రాలయం మండలం మాధవరం గ్రామం 9, మాధవరం తాండ 1, పెద్దకడబూరు మండలం తారాపురం గ్రామం 5, ఆదోని మండలం బసాపురం గ్రామం12, నాగనాతనహళ్లి గ్రామం 26, హొళగుంద మండలం హెబ్బటం గ్రామం 22, కౌతాళం మండలం వల్లూరు గ్రామం13, కుంబలనూరు గ్రామం 11. కర్నూలు రెవెన్యూ డివిజన్ లోని కర్నూలు అర్బన్ జొహరాపురం గ్రామము 13, ఓర్వకల్లు మండలం కాల్వ గ్రామం 148, కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామం 40, వెల్దుర్తి మండలం బుక్కాపురం గ్రామం 13, కోడుమూరు మండలం కోడుమూరు గ్రామం 37, కర్నూల్ రూరల్ మండలం జి.సింగవరం గ్రామం 18, గూడూరు మండలం బూడిదపాడు గ్రామం 13, సి.బెళగల్ మండలం కొండాపురం గ్రామం21. పత్తికొండ రెవెన్యూ డివిజన్లోని పత్తికొండ మండలం పందికోన గ్రామం16, క్రిష్ణగిరి మండలం క్రిష్ణగిరి గ్రామం 24, మద్దికేర మండలం మద్దికేర ఈస్ట్ గ్రామం 45, ఆలూరు మండలం ఆలూరు గ్రామం 32, చిప్పగిరి మండలం ఏరూరు గ్రామం13, ఆస్పరి మండలం డి.కోటకొండ గ్రామం 10, హాలహర్వి మండలం బిలేహాల్ గ్రామం 17, దేవనకొండ మండలం కరివేముల గ్రామం11... మొత్తం 29 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి 704 అర్జీలను అధికారులు స్వీకరించారు. ఇందులో ప్రభుత్వ భూములపై ఆక్రమణ/రక్షణ 24, ఏపీ అసైన్డ్ భూములు (%ూా% యాక్ట్ 1977) 5 ఫిర్యాదులు , ఇంటి పట్టాల కొరకు 08, ప్రభుత్వ భూమి కొరకు 33, కుల ధృవీకరణ 1, నిషిద్ధ భూముల జాబితా నుండి తమ భూములు తొలగించాలనే ఫిర్యాదులు 44, రీ సర్వే గ్రీవెన్సు 47, జీఎస్ డబ్ల్యూఎస్/మీసేవ గ్రీవెన్స్ 1, ఇనామ్స్ గ్రీవెన్స్ 16, భూ సేకరణ ఫిర్యాదులు 1, ఆర్ఓఆర్ కేసులకు సంబంధించి 467, రెవెన్యూ అండ్ అదర్ కోర్ట్స్ 01, వాల్టా యాక్ట్ 01, ఇతరాలు 56 మొత్తం కలిపి 704 అర్జీలు వచ్చాయి.రెవెన్యూ సదస్సులు నిర్వహించిన 6 వ తేది(మొదటి రోజున) 730 అర్జీలు , 9 వ తేది ( రెండవ రోజు) 227 అర్జీలు, 10 వ తేది (మూడవరోజు)709 అర్జీలు, 11 వ తేది(నాల్గవ రోజు) 724 అర్జీలు,12 వ తేది(ఐదవ రోజు) 704 అర్జీలు...మొత్తం ఇప్పటి వరకు 3094 అర్జీలు అధికారులు స్వీకరించడం జరిగింది.

## తెలుగు రాష్ట్రాల్లో....

# రాబోతున్న సంక్షోభం

**పని చేసేవాళ్ళు దొరకని స్థితిలోకి తెలుగు రాష్ట్రాలు**

**ఇతర రాష్ట్రాల పని వాళ్ళ చేతిలో కీలక రంగాలు**

**ఉచితాలకు అలవాటు పడుతున్న తెలుగు ప్రజలు**

**ఆలూరు డిసెంబర్ 12 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లో రాబోయే కాలంలో పని సంక్షోభం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే పలు కీలక రంగాల్లో ఇతర రాష్ట్రాల ప్రజలు పాతుకుపోయారని, ఇది ఇలాగే కొనసాగితే తెలుగు రాష్ట్రాల్లో ఆర్థిక సంక్షోభం ఏర్పడే అవకాశం ఉందని నిపుణుల అభిప్రాయం

**ఇతర రాష్ట్రాల పని వారు, వారు చేసే పనులు:** బీహార్ ఇటుక బట్టి నుండి , వరినాట్లు, పత్తి ఏరే దాకా అన్ని రకాల కూలి పనులు చేస్తున్నారు. ఒరిస్సా అన్ని రకాల కార్మికులు గా వంటకాల తయారీదారులు గా చేస్తున్నారు. రాజస్థాన్ – టీ స్టాల్ మరియు హెూటల్, సానిటరీ షాప్ల నిర్వహణ చేస్తున్నారు రెండు తెలుగు రాష్ట్రము వీళ్లది షాప్ లే ఎక్కువ ఉత్తరప్రదేశ్ – టైల్స్ వేసే పని నుండి పెయింటింగ్, అన్ని రకాల ఇంటి లోపలి అలంకరణలుచేస్తున్నారు .కేరళ ఇంగ్లీష్ బోధించు టీచర్లు గా పని చేస్తున్నారు. కర్ణాటక –భవన నిర్మాణ కూలీలు గా పని చేస్తున్నారు.ఇలా ఇతర రాష్ట్రాల నుండి ఇక్కడికి వచ్చి ఎంతో మంది ఉపాధి పొందుతున్నారు.రెండు తెలుగు రాష్ట్రాల వాళ్లు మాత్రం మందు, మాంసం ఎవరు పంచుతాడు ఎవరు ఎక్కువ డబ్బులు ఇస్తాడు అంటూ పూటకో జెండా చేతిలో పట్టుకుని తెలిసిన పనిని, చేతిలో ఉన్న వృత్తినీ వదిలేసి సమయాన్ని వృధా చేస్తూ ఉచితాలకు, వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.ఇది ఇలాగే కొనసాగితే రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ సంపదను గణనీయ భాగం ఇతర రాష్ట్ర ప్రజలు తీసుకు పోతే మన వాళ్ళు దివాలా స్థితికి వస్తారు. వారు పని చేసే అలవాటు కూడా మర్చి పోతారు. ఆ తరువాత పని చేస్తామన్నా ఎవరూ పని ఇవ్వని పరిస్థితి వస్తుంది. ఇది రాబోయే కాలంలో ఏపీ, తెలంగాణ లో పని చేసే వారిని సంక్షోభ స్థితికి నెట్టి వేస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేసున్నారు.

# తల్లిపై కొడుకు కత్తితో దాడి

**కదిరి డిసెంబర్ 12 సూర్య న్యూస్**

ఫ్రీ ఫైర్ గేమ్ ఆడుతున్న సమయంలో ఫోన్లో డేటా అయిపోయిందని తల్లిని మొబైల్ అడిగినందుకు తల్లి ఫోన్ ఇవ్వలేదని తల్లి నిద్రిస్తున్న సమయంలో కొడుకు తల్లి మీద ఉన్న



కోపంలో కత్తితో గొంతు పై దాడి చేయడం జరిగింది. పిల్లలకు మనము ఫోన్ ఇచ్చి చెడగొడుతున్నాం. బయటికి వెళ్లి ఆడుకోవాల్సిన వయసులో ఇంట్లో కూర్చుని ఫోను నొక్కుకుంటా ఫ్రీ ఫైర్ పబ్జి లాంటి గేమ్స్ ఆడుతూ వాళ్ళ మానసిక పరిస్థితి చాలా దెబ్బతింటుంది. అలాంటి సమయంలో మనం ఏది అడిగినా వాళ్ళు చాలా కోపంగా తీసుకుంటారు.అందుకే పిల్లలకు ఫోన్ నుండి చాలా దూరంగా పెట్టాలి.

## ఆరోగ్యం పై విద్యార్థులకు

# అవగాహన



**ఆళ్లగడ్డ డిసెంబర్ 12 సూర్య న్యూస్** బాల బాలికలు సంపూర్ణ ఆరోగ్యం, మెరుగైన విద్య అభ్యసించడం ద్వారా సమగ్ర అభివృద్ధిని పెంపొందించుకోవచ్చని గురువారం ఆర్.కృష్ణాపురం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రాష్ట్రీయ కిషోర్ స్వాస్త్య కార్యక్రమం( ఆర్ కే ఎస్ కే) లో భాగంగా ఆరోగ్య సేవలు, హెల్త్ శానిటేషన్, రక్తహీనత నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రక్తహీనత లోపం లో ఉన్న విద్యార్థులకు ఐరన్ మాత్రలు అందించి రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకౌమార దశ శారీరక మానసిక ఎదుగుదలకు ఆరంభ దశ కాబట్టి వారికి సంపూర్ణ పోషకాహారం అందించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులు భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత ప్రతి ఒక్కరూ చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. రక్తహీనత సమస్యలను అధిగమించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. నాన్ కమ్యూనికేబుల్ వ్యాధుల నివారణ ,మానసిక ఆరోగ్యం, కౌమార దశలో పిల్లల్లో శారీరక మానసిక మార్పులు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు అతి సారలక్షణాలు కనపడగానే ఓఆర్ఎస్ ద్రావణాన్ని సేవించాలని జింకుమాత్రలు అందించాలన్నారు. అనంతరం పిల్లలకు అందించే ఆహార పదార్థాలను పరిశీలించారు. మరుగుదొడ్ల నిర్వహణ స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థులు అడిగిన వెంటనే శాశ్వత తాగునీటి

# పరిస్కారం చూపిన ఎమ్మెల్యే అమిలినేని

**కళ్యాణదుర్గం :** అనంతపురం జిల్లా కళ్యాణ దుర్గం మండలం మోరెపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ కాల నీలో ఏడాది నుంచి తాగునీటి ఇబ్బందులు ఉన్నాయని కాలనీకి చెందిన మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.. మోరెపల్లి గ్రామంలో స్థానికంగా టమోటో గ్రేడింగ్ చేస్తున్న కూలీలలను లిఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పలకరించి వారితో కాసేపు ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. వారు తమ కాలనీలో ఏడాది నుంచి నీటి సమస్య ఉందని చెప్పడంతో వెంటనే పంచాయతీ కార్యదర్శికి ఫోన్ చేసి ఒక వారంలోగా బోరు వేయించి, మోటారు, విద్యుత్ కనెక్షన్ ఇప్పించి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు.. గ్రామస్థులు అడిగిన వెను వెంటనే శాశ్వత పరిష్కారం చూపిన లిఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబులి కు గ్రామ మహిళలు కృతజ్ఞతలు తెలిపారు..

## తల్లితండ్రులు ఇద్దరూ చనిపోయి అనాథలైన పిల్లలకు

# పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకుంటాం

**కలెక్టర్ల సదస్సులో పేర్కొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చిన కర్నూలు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా**







**అమరావతి/కర్నూలు డిసెంబర్ 12 సూర్య న్యూస్**

వెలగపూడి సచివాలయంలో రెండవ రోజు నిర్వహించిన కలెక్టర్ ల సదస్సులో తల్లితండ్రులు ఇద్దరూ చనిపోయిన అనాథలైన పిల్లలకు పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు తెలిపారు.పెన్షన్ ల అంశంపై జరిగిన చర్చ సందర్భంగా కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఈ అంశాన్ని లేవనెత్తారు..ఆస్పత్రుల్లో ప్రసవ సమయంలో తల్లి చనిపోయి అనాధగా మారిన పిల్లలకు, ప్రమాదాల్లో తల్లిదండ్రులు చనిపోయి అనాధ లైన పిల్లలకు, పాక్షికంగా అనాధ లైన పిల్లలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద పెన్షన్ మంజూరు చేస్తే బాధ నుండి వారికి కొంత ఉపశమనం కలుగుతుందని కలెక్టర్ ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు..మిషన్ వాత్సల్య కింద వీరికి 3 ఏళ్లు దాకా మాత్రమే కొంత సాయం అందుతోందని కలెక్టర్ వివరించారు...కలెక్టర్ చేసిన వినతిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ మొదట తల్లిదండ్రులు ఇద్దరూ చనిపోయిన పిల్లలకు సాయం చేద్దామని, ఈ అంశంలో గైడ్ లైన్స్ తయారు చేయాలని సంబంధిత శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.కలెక్టర్ల మొదటి కాన్ఫరెన్స్ లో భర్త చనిపోయిన వెంటనే అతని భార్యకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని తాను ముఖ్యమంత్రి గారిని కోరిన వెంటనే ఉత్తర్వులు జారీ చేశారని కలెక్టర్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.